జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 16 జులై 2025 | సంపుటి: 18 | సంచిక: 130 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

**గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా**

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మిగతా1 2లో..

## రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

**డిప్యూటి సిఎం భట్టికి బిజెపి అధ్యక్షుడు లీగల్ నోటీసులు**

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు షాక్ ఇచ్చారు. రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు

మిగతా 2లో..

### ముగిసిన శుభాంశు శుక్లా

# రోదసీయాత్ర

క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి

ప్రధాని మోదీ తదితరుల శుభాకాంక్షలు

**గగన్‌యాన్‌కు శుభాంశు శుక్లా అనుభవం జోడింపు**



కాలిఫోర్నియా,జూలై15(ప్రజాజ్యోతి): భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు.

మిగతా 12లో..



# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

**జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్**

**బనకచర్లపై ఎపి ప్రభుత్వం పట్టు**

**తెలంగాణ లేఖతో సమస్య జటిలం**

ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది.

న్యూఢిల్లీ/హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం

మిగతా 12లో..

### బల్క్ డ్రగ్స్ రాజధానిగా

# హైదరాబాద్

43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే



గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు.

## కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

**విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావు అరెస్ట్**

**ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు**

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు- ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు

మిగతా 2లో..



### తెలంగాణకు

# అన్యాయం జరగదు

- బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి
- బిసిల్లో ముస్లింలకు చోటు తగదు
- దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది
- కేంద్ర హోంమంత్రి బండి సంజయ్

కరీంనగర్,జూలై15(ప్రజాజ్యోతి): తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిగిలేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే

మిగతా 2లో..



## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

**పలు సూచనలు చేస్తూ టిడిపి వినతిపత్రం**

**ఢిల్లీలో ఈసీని కలిసిన పార్టీ నేతలు**

న్యూఢిల్లీ,జూలై15(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక

మిగతా 12లో..

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

**మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు**

**కాల్పుల్లో చందునాయక్ అక్కడిక్కడే మృతి**

**పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు- చేసుకుంది.

మిగతా 12లో..

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం

ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

ముంబై,జూలై15(ప్రజాజ్యోతి): టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టె-స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది.



# సంపాదకీయం

## బిసి రిజర్వేషన్లు...స్థానిక ఎన్నికల సమరం !

బిసి రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్ల అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నిఆదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్‌లో ఆర్డినెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్ధండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపిలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

### 23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్ ను హిమాయత్ నగర్ లోని ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అనిల్, జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎఐడిఎస్ఓ నేత నితీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ ,కిరణ్ పిడిఎస్‌యు నాయకులు హరీశ్ నవీన్,శ్రీను,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు-,కార్పొరేటు- విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీ-చర్, ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చెయ్యాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, విద్యార్థులకు ఆర్‌టిసిలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని సమావేశం డిమాండ్ చేసింది.

# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?



మొదటిపేజీ తరువాయి..

కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు- రాష్ట్రాల తరపున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.

ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించు కొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# తెలంగాణకు అన్యాయం జరగదు

మొదటిపేజీ తరువాయి..

ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేందప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం



ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు. బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.

## కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

మొదటిపేజీ తరువాయి..

జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభించినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు.

ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు- పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

హైదరాబాద్,జూలై15(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు- ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు- తెలుస్తుంది. ??ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీ-ల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూ లో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా మంగలశారం బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల

**CHANGE OF NAME**

I, POLEPALLI VIHAN (Old Name), S/o: RAJASHEKAR, R/o: 2-194, DEVANNAPET (V) HASNPARTHY (M) Hanumakonda (D) - 506370here by declare that I have changed my name in Aadar Card as **POLEPALLI SRIYANSH** (New Name), S/o: RAJASHEKAR, R/o 56 - 2 - 235, DEVANNAPET (V), HASANPARTHY (M) Hanumakonda (D) - 506370

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

నెం.ఇ2/932/2025 తేది: 03-07-2025
గెజిట్ నెం.109/2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం - 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలములోని సాయినిపల్లి గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 మార్కండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 1 ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.34 గుంటలు/ సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 1 ఆర్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కావున ఎ౹౹లు 1.34 గుం౹౹ భూమి మార్కండేయ లిఫ్ట్ యొక్క సాయినిపల్లి కెనాల్ సబ్ మైనర్ 1 ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము:సాయినిపల్లి మండలం:బిజినపల్లి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర.స. | సర్వే నెం./ ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 224 | పట్టా | మెట్ట | 0.02 | వెంకటమ్మ భర్త చంద్రయ్య (0.02) బని వెంకటయ్య తండ్రి పెద్ద రాములు చిన్న రామయ్య తండ్రి నాగన్న తండ్రి బుచ్చన్న బి.కొండమ్మ భర్త పర్వతాలు బి.బంగారయ్య తండ్రి మాసయ్య బి.దస్తగిరి తండ్రి చిన్న రాములు నర్సింహ్మ తండ్రి [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 2 | 227 | [illegible] | మెట్ట | 1.21 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 221 | పట్టా | మెట్ట | 0.11 | తండ్రి గంగయ్య రాగి నిరంజన్ తండ్రి కొమ్ములయ్య మణెమ్మ భర్త కృష్ణయ్య కుర్మయ్య తండ్రి బాలయ్య పెద్ద బాలయ్య తండ్రి చిన్న చంద్రయ్య పెద్ద నిరంజన్ తండ్రి కొమ్ములయ్య ఎస్. కృష్ణయ్య తండ్రి బుచ్చన్న ఎన్.నాగమ్మ భర్త పుల్లయ్య యం. రామంజ తండ్రి తుస్సియా చంద్రమ్మ భర్త బాల్య లచ్య తండ్రి రూప్లా యం.హన్మంతు తండ్రి నాన్య లంబాడి కేడి తండ్రి దేన్య యం.సీతారాములు తండ్రి నాన్య లంబాడి నర్సియ తండ్రి బాల్య సి.శంకర్ తండ్రి రామానుజన్ రాత్లావత్ దేన్య తండ్రి (0.05½) రాత్లావత్ రాజ్య తండ్రి వచ్చయ్య (0.05½) సి.మహేష్ తండ్రి నిరంజన్ సి.చరణ్‌కుమార్ తండ్రి తిరుపతయ్య సి.భీమయ్య తండ్రి వెంకటయ్య సి.రేణుకమ్మ భర్త తిరుపతయ్య సి.రాజు తండ్రి సి.నరసింహ్మ సి.తిరుపతయ్య తండ్రి పెద్ద నర్సింహ్మ సి. లక్ష్మి భర్త శివుడు సి.కృష్ణయ్య తండ్రి వెంకటయ్య సి.కృష్ణమ్మ భర్త చెన్నయ్య సి.శ్రీశైలం తండ్రి నిరంజన్ సి.శైలజ భర్త మార్కెండయ్య భూజాల రుద్రయ్య తండ్రి రాములు ఆర్. దేన్య తండ్రి పెంట్యా సి.ముత్యాలమ్మ భర్త రామానుజన్ | 227/20 | 227/21 | 227/30 | 227/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 1.34 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ. యస్.పి., నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఒ.ఎం.ఎస్.నెం.51, తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.367/LA/PP/Advt/Pub/2025-26

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

నెం.ఇ2/867/2025 తేది: 01-07-2025
గెజిట్ నెం.96/2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం - 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలములోని పోలేపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.34 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కండేయ లిఫ్ట్ కెనాల్ (Sub Minor-1L on Minor-3L) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కావున ఎ౹౹లు 0.34 గుం౹౹ భూమి మార్కండేయ లిఫ్ట్ కెనాల్ (Sub Minor-1L on Minor-3L) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము:పోలేపల్లి మండలం:బిజినపల్లి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర.స. | సర్వే నెం./ ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 43 | పట్టా | మెట్ట | 0.14 | జరుపుల నేన్య తండ్రి మాన్య (0.04) జరుపుల శ్రీను తండ్రి బాలు (0.05) జరుపుల మల్లేష్ తండ్రి బాలు (0.05) జరుపుల రాజు తండ్రి భాష జరుపుల శారద భర్త శ్రీను [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 2 | 44 | పట్టా | మెట్ట | 0.10 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 70/8 | లావుణి పట్టా | మెట్ట | 0.06 | క్యాసాని రమేష్ తండ్రి అంజయ్య మేకల కుర్మయ్య తండ్రి బాలయ్య వేముల ఉద్దాలు తండ్రి బాలయ్య ముదావత్ ముత్యాలి భర్త పూర్యా చాకలి అమృతమ్మ భర్త వెంకటయ్య [illegible] | 49 | 44 | 70/4 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 4 | 49 | పట్టా | మెట్ట | 0.04 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | మొత్తము | | 0.34 | | | | | | | | | |

[illegible]

DIPR RO.No.374/LA/PP/Advt/Pub/2025-26

## పాఠశాలను తనిఖీ చేసిన ఎం.ఈ. ఓ...



బెజ్జూర్ జూలై 15 (ప్రజాజ్యోతి) : మండలంలోని సోమినిగ్రామంలోని మండల పరిషత్ పాఠశాలనుమంగళవారంఎంఈఓసునీత ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,మెనూ ప్రకారం ఆహారం అందించాలని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంద్రం భిక్షమయ్య. నాయకులు ఆత్రం సాయి గారు . లంగారి శ్రీనివాస్ దుర్గం శంకర్ దందేర ఇస్తారి కొరెత సత్యం పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## అధికార పార్టీ పదవుల త్వరలో వితరణ

- పోటీ ఆశావహంలో ఉత్కంఠ
- ప్రజల్లో మెలిగే వ్యక్తిని ప్రకటిస్తామంటున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ జూలై 15 (ప్రజాజ్యోతి) : రానున్న స్థానిక సంస్థల ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలను దీటుగా ఎదుర్కొని అభ్యర్థుల్ని గెలిపించే దిశ దశను చాటి చెప్పే ధీటైన అభ్యర్థులకు ఖానాపూర్ నియోజకవర్గంలో పదవులు ప్రజల్లో మెలిగే వ్యక్తికి అంటగడతామని స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ బాహాటంగా ప్రకటించారు రాష్ట్రస్థాయి పార్టీ పదవులు అయిపోగా ఇక జిల్లా నియోజకవర్గ మండల పట్టణ గ్రామస్థాయిలో కొత్త కార్యవర్గాలను నియమించాల్సి ఉంది దీనికి గత నాలుగు నెలలుగా ఆయా పరిశీలకులు నియోజకవర్గ జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయికూడా కసరత్తు చేసి జాబితాను తీసుకెళ్లారు అయితే ఈ నెల 16 తో పాటు నెలాకర వరకు జాబితాను ప్రకటించే అవకాశం ఉన్నందున గ్రామ పట్టణ మండల నియోజకవర్గ జిల్లా స్థాయి అధ్యక్ష కార్యదర్శుల ఆశావహులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు గత 11న నిర్మల్ లో రాష్ట్రంక సభ్యులు యువ నాయకులు అనిల్ యాదవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల కమిటీ పరిశీలకులుగా సమావేశం ఏర్పాటు చేశారు తుది జాబితా పూర్తి చేసి అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గాలను ప్రకటించే దిశలో పార్టీ నాయకులు ఉండగా అదిలాబాద్ పార్లమెంటు స్థాయిలోని ఏడు నియోజకవర్గాల్లో ఏకైక వ్యక్తి ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గెలవడంతో పాటు పార్టీలో రాష్ట్ర కార్యదర్శి పదవిని రెండోసారి దక్కించు కోవడం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు కావడం వల్ల ఆయా జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు సముచిత స్థానం ఎంపికలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది అయితే మొదట తన నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ ఉట్నూర్ ఇంద్రవెల్లి జన్నారం సిర్పూర్ యు మండలాల్లోని గ్రామ పట్టణ మండల అధ్యక్షుల మొదట ప్రకటించాల్సి ఉంది ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని మండలాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించి కార్యకర్తల నాయకులకు అవగాహన కల్పించి తుది జాబితా రెడీ చేసి ఉంచినట్లు తెలుస్తోంది అయితే ఆశావాహులు పైరవీలు చేయరాదని ఎమ్మెల్యే ప్రకటించడంతో పలువుర్లు తమకు తమకు అని అడిగే ధైర్యం ఎవరు చేయడం లేదు ముందుగా ఇచ్చిన జాబితాలో ఒక పదవికి ఐదు పేర్లను పరిశీలనలో తీసుకొని కొన్ని మండల గ్రామాల్లో ఒకే పేరును రెడీ ఉంచి కొన్ని మండల గ్రామాల్లో రెండేసి పేర్లు సూచించి కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది ఏదేమైనా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బి ఆర్ఎస్ పార్టీలను ఎదుర్కొని అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లే దక్షత కలిగిన వాళ్లు అయితేనే విజయం సులభం అవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు మాసమ్మతి లేకుండా కార్యక్రమం పూర్తవుతుందా వేచి చూడాల్సిందే.

## ఓపెన్ కాస్ట్ భూ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

- గోలేటి ఓపెన్ కాస్ట్ లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 60 లక్షల నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి
- కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల రోడ్డు రవాణా హైవే శాఖ సహాయ మంత్రి శ్రీ హర్ష మల్హోత్ర కి విజ్ఞప్తి
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్



కొమరం భీం జిల్లా ప్రతినిధి జూలై 15 (ప్రజాజ్యోతి) : కొమురం భీం జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటికి కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల రోడ్డు రవాణా హైవే శాఖ సహాయ మంత్రి శ్రీ హర్ష మల్హోత్ర కి గోలేటి సోనాపూర్ రైతులతో కలిసి వినతి పత్రం ఈ సందర్భంగా మాట్లాడుతూ గోలేటి ఓపెన్ కాస్ట్ లో భూములు ఇండ్లు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని ఓపెన్ కాస్ట్ భూములకు సింగరేణి యాజమాన్యం ఎకరాకు 60 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు సింగరేణిలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలి సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ పేరుతో భూమి తీసుకుంటున్న రైతులకు ఎకరాకు భూభారతి ప్రకారం మార్కెట్లో ఎకరాకు 20 లక్షల కంటే ఎక్కువ తక్కువ లేదని గోలేటిలో రిజిస్ట్రేషన్ వేల్యూషన్ విలువ మినిమం 20 లక్షల వరకు ఉందని దానికి సింగరేణి యాజమాన్యం రెండు రెట్లు ప్రకారం 60 లక్షలు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికే తక్కువ రెండు లక్షల 25 వేల రూపాయల తక్కువ విలువ చూపించి రేటు కట్టి మేము అడిగినా రెండు రెట్లుతో 7.76 వేల రూపాయలు అధికంగా ఇస్తున్నామని చెప్పి అవార్డు ప్రకటించి రైతులను మోసం చేస్తున్నారు బయట మార్కెట్లో ఒక గుంట భూమి ఎకరానికి 20 లక్షలు ఉంటే సింగరేణి రైతులకు ఎకరాకు రెండింతలు కలుపుకొని 7.56 లక్షలు ప్రకటించే రైతులను త్రీవ నష్టానికి గురిచేసి రైతులను మోసం చేయడం ఎంతవరకు సమంజసం సింగరేణి యజమాన్యం కొంతమంది బ్రోకర్లను నియమించుకొని భూమి కొలతల్లో హెచ్చుతగ్గులు సృష్టించి కాస్తు పట్టాదారు అడవి భూమి పేరుతో దళిత గిరిజన బీసీ వర్గాలు భూమి సాగు చేసుకుంటున్నా రైతుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారు మార్కెట్ విలువ 20 లక్షలు ఉన్నందున నష్టపరిహారం రెండు రెట్లు చొప్పున ఎకరానికి 60 లక్షలు ఇచ్చి కుటుంబంలో ఒకరికి సింగరేణిలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కోరారు లేనిపక్షంలో సింగరేణికి భూములు ఇచ్చే ప్రసక్తి లేదని రైతుల విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి వన్ వేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు సోనాపూర్ గ్రామ పటేల్ కొమరం దొందె రావు సొల్లు లక్ష్మి అసెంబ్లీ కన్వీనర్ అరిగేలా మధుకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణ కుమారి ఆసిఫాబాద్ మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి వై సుచిత్ మండల అధ్యక్షులు మల్రాజు రాంబాబు చేవూరి నవీన్ గౌడ్ ఇప్ప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై సమీక్ష

- ట్రాఫిక్ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- ఎస్పీ డా: జి.జానకి షర్మిల






నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 16, (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు అండర్ ఇన్వెస్టిగేషన్ (%ఏ।%) కేసులపై జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల జిల్లా పోలీసు అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులకు తగు సూచనలు చేశారు.ముఖ్యంగా మిస్సింగ్ కేసులు మరియు బీ.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ 194 కింద ఉన్న కేసుల పురోగతిపై సమగ్రంగా ఆరా తీసారు. అంతే కాకుండా ప్రజలు ట్రాఫిక్ సమస్యల వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.ముఖ్యంగా గంజాయి వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రతి కేసుపై సమగ్ర విచారణ జరిపి, విచారణను వేగవంతం చేసి కోర్టుల్లో సమర్థవంతంగా సమర్పించాలి అని స్పష్టం చేశారు. విచారణలో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని పెండింగ్ కేసులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని, ప్రతి కేసుపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఇన్స్పెక్టర్లకు మరియు ఎస్.హెచ్.ఓ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో పాటు,భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన,ఇన్స్పెక్టర్లు మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.చ్ఓ లు హాజరయ్యారు.

# ఖబర్దార్ గౌడ వ్యతిరేకుల్లారా.. ఈత తాటి చెట్లను ధ్వంసం చేసిన వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలి

- జై గౌడ జాతీయ కమిటీ కొమరం భీం జిల్లా అధ్యక్షులు - బైరగొని సతీష్ గౌడ్







కొమురం భీం జిల్లా ప్రతినిధి జులై 15 ప్రజాజ్యోతి : పూర్వం అనాతి కాలము త్రేతా యుగం నుండి నిర్వహిస్తున్న గౌడ గీత వృత్తి సహజ సిద్ధమైన ప్రకృతి కి కింపైనటువంటి ఈత తాటి వృక్షాల నుండి సేకరింపబడుతున్న గీత గౌడ వృత్తి పై గౌడ వ్యతిరేక దారులు తమ వృత్తిపై దాడులకు పూరి గొలుపుతూ ఈత తాటి చెట్లను తొలగించడం కల్లు గీత వృత్తిపై అవలేనగా ఆలోచిస్తూ చెట్లను ధ్వంసం చేస్తున్న గౌడ వ్యతిరేకులపై ప్రభుత్వం వెంటనే చట్టపర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొమరం భీం జిల్లా జై గౌడ జాతీయ కమిటీ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బైరగోని సతీష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ వృత్తి అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ఈత తాటి చెట్లు పెంచుకోవడానికి గౌడులు నివసిస్తున్న గ్రామానికి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి అందులో ఈత తాటి చెట్లు పెంచేందుకు అనుమతులు ఇస్తూ గౌడ వృత్తిని అభివృద్ధి పరుస్తూ స్వచ్ఛమైన ఈత తాటి కల్లు ప్రజలకు అందే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈత తాటి చెట్లు నరికి వేసిన వారిపై నాన్ వెలబుల్ పి డి యాక్ట్ కేసు నమోదు చేయాలి ఈత తాటి చెట్ల నరికి వేతకు పురుగోలిపిన వారెంతటి వారైనా గానీ వదిలిపెట్టి ప్రసక్తే లేదని ఈత తాటి చెట్ల పై నుండి పడి మరణించిన గీత కార్మిక కుటుంబాలకు వెంటనే ఎక్స్గ్రేషియా అందే విధంగా అరత గల వారికి టిఎఫ్టి లైసెన్సులు గుర్తింపు కార్డులు పెన్షన్లను మంజూరు చేసి 560 జీవో ప్రకారం ఈత తాటి చెట్ల పెంపకానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమి పట్టా సర్టిఫికెట్ ఇచ్చి సొసైటీలకు భూమి పొజిషన్ చూపించాలి గౌడ గీత కార్మికులకు నూతన సొసైటీల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ వాయిస్తూ గౌడుల ఆత్మగౌరవం కు భంగం వాటిల్లకుండా గౌడ వ్యతిరేకులపై చట్టపర చర్యలు తీసుకోవాల్సిందిగా కులవృత్తిపై ఆధారపడిన గౌడ బాంధవులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

# టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఫారెస్ట్‌ను రద్దు చేయాలి

- గిరిజనుల భూమిని అడవిని నీటిని కార్పోరేట్లకు అప్పజెప్పే కుట్రే జీవో నెంబర్ 49
- భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం



కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 15 ప్రజాజ్యోతి : ఆదివాసి ఇతర పేదలను జల్ జంగిల్ జమీన్ కు దూరం చేసే జీ.ఓ నెంబర్ 49 ని 2025 మే 30న కేంద్ర సర్కార్ కు తలవంచి రాష్ట్ర సర్కార్ తీసుకు వచ్చింది ఈ జీఓ అమలయితే కుమురం భీమ్ జిల్లాలోని 339 గ్రామాలకు మనుగడ లేకుండా పోతుంది వెంటనే ఈ జీఓ 49 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తు ఆసిఫాబాద్ మండలం మన్కపూర్ గ్రామంలో కరపత్రాల విడుదల చేశారు సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ జీఓ 49 తడోబా ,అందేరి రిజర్వు ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కుమురం భీమ్ జిల్లాలోని కాగజ్ నగర్, ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను పేర్కొంటూ తీసుకువచ్చిన జి ఓ నెంబర్ 49కి కుమురం భీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ను రద్దు చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతం భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున జిల్లాలో గ్రామ సభలు నిర్వహించకుండా స్థానిక గిరిజనుల ప్రజాభిప్రాయం తీసుకోకుండా పీసా చట్టం అమలు చేయకుండా జీఓ ను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా బిజెపి పాలించే రాష్ట్రాలలో అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు పులుల సంరక్షణ అడవుల సంరక్షణ పేరుతో ఖాళీ చేయించి ప్రభుత్వ అడుగుని కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పి ఆదివాసులను ఇతర పేదలను అడవులకి ఊరికి భూమికి దూరం చేయాలనే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుతున్నాయి, దానికి నిదర్శనమే జీఓ నెంబర్ 49 తీసుకురావడం, దీన్ని ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఆదివాసులను నిరుపేద ప్రజలను కలుపుకొని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గేడం టీకానంద్ సిపిఎం పార్టీ ఆసిఫాబాద్ మండల కన్వీనర్ గొడిసెల కార్తీక్ మరియు ప్రజలు మడవి చందు ఆత్రం జైతూ రాము భీము లచ్చు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్యూ న్యూస్‌పై దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలి

క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడిని ఖండిస్తూ కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిరసన




కాగజ్ నగర్ రూరల్: జూలై15 (ప్రజాజ్యోతి) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆదివారం జరిగిన తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలని నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.

కాగజ్ నగర్ పట్టణ ప్రింట్ %ఇ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ విచక్షణా రహితంగా జాగృతి అనుచరులు మీడియా మిత్రులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. రాజకీయ ప్రోత్బలంతో ఇటువంటి దాడులకు పాల్పడితే ముసు ముందు చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు వెంటనే ప్రభుత్వం స్పందించి దాడి చేసిన జాగృతి అనుచరులపై కఠిన శిక్షలు విధించవలసిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పల్లవి వెంకన్న. ఆంజనేయులు, కడారి శ్రీనివాస్, మహమ్మద్ పాషా, ఫయాజ్. నసీర్, రహేమాన్ ఫారోక్, పట్టాన్,తీన్మార్ మల్లన్న టీం జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గ నిరంజన్ మండల అధ్యక్షుడు గాడిపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసమే సంక్షేమ పథకాలు అమలు

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ జూలై 15 (ప్రజాజ్యోతి) : పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం పెంబి మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మండల కేంద్రంలోనీ జెడ్పీఎస్ఎస్ పాఠశాలతో పాటు మందపల్లి గ్రామంలోని కెబీబీవీ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదింటి అడపడుచుల ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం వారికి 1లక్ష నూట 16 రూపాయలను అందిస్తుందని తెలిపారు. పేదలకు మేలు చేయడమే కోసమే ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల చుట్టూ మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ స్వప్నిల్ రెడ్డి కదార్ల గంగా నరసయ్య ఎంపీడీవో రమాకాంత్ అధికారులు, ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వడకంపై పట్టణ వ్యాపారులకు అవగాహన

- మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్





ఖానాపూర్ జూలై 15 (ప్రజాజ్యోతి) : ప్లాస్టిక్ వాడ కంపై ఖానాపూర్ పట్టణానికి చెందిన వ్యాపారస్తులతో మంగళవారం స్థానిక వాసవి మాత ఆలయంలో ఖానా పూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ వ్యాపా రస్తులు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అమ్మకాలు కొనుగోలు ప్లాస్టిక్ కవర్లను చేయకూడదని వాటి వల్ల పర్యావరణం చెడిపోయి అనేక సమస్యలు వస్తాయని అన్నారు. ప్రజల అనర్థాలను గమనించి ప్లాస్టిక్ వస్తువులను విక్రయించిన కొనుగోలు చేసిన చట్టా ప్రకారం చర్యలు తీసుకుంటామని పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ వ్యాపారస్తులు బుచ్చన్న, జితేందర్, యాదగిరి, మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లలో వసతి పొందుతున్న పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 16, (ప్రజాజ్యోతి) : జిల్లాలోని చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ల (సి.సి.ఐ)లో వసతి పొందుతున్న చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని 44 మంది అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. దీంతో వారు ప్రభుత్వంతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఏకంగా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అరత కలిగారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసిన రెండవ జిల్లా నిర్మల్ కావడం గర్వకారణమన్నారు.

## జిల్లా పరిషత్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపీ జి. నగేష్






బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి జూలై 15 : బజార్ హత్నూర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు. ప్రైవేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్యను నేర్పించుటకు ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగాపని చేస్తు న్నారని ఎంపీ అన్నారు. బిజెపి రాష్ట్ర సభ్యులు తాటి పెల్లి రాజు, బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ నాయకులు గణేష్,నానం రమణ, కొత్త శంకర్, వామన్ గిత్తే, మురళీ, ఎం ఈ ఓ కిషన్, ఎచ్ ఎం భూమన్న,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేయకుంటే గ్రామలలో తిరగనివ్వం



బెజ్జూర్ జూలై 15(ప్రజాజ్యోతి): మండలంలోని గిరిజన ప్రాంతాల్లో రోడ్లు. కలవట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, మెగవెల్లి సుస్మీర్ సోమిని తదితర సమీప గ్రామప్రజలు మాట్లాడుతూ అనారోగ్యాం వస్తే చాలా ఇబ్బందులు పడుతున్నామని రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారిందని తెలిపారు. మా సమస్యలను స్పందించిన మాజి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రోడ్డుకు మెరంవేసారని తెలిపారు. ఇప్పటికైన పాలకులు స్పందించాలని.శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.లేనియెడల రాబోయే ఎన్నికల్లో గ్రామలలో తిరగనివ్వం అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో నైతం సత్తయ్య. ఆలం అనిల్. శంకర్. ఆత్రం సాయి. లంగారి. శ్రీనివాస్. అమీరొద్దిన్. నైతం రాజు. దందేర ఇస్తారి. దుర్గం శంకర్. మల్లాజి. దందేరా ఇస్తారి. చంద్రశర్. తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కమిషనర్ నుంచి నారాయణపేట మున్సిపాలిటీ కమిషనర్ కార్యాలయానికి నోటీసు

– సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 15 జూలై ( ప్రజా జ్యోతి)** నారాయణపేట : జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ 11-01-2022 తారీఖు రోజున నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూముల గురుంచి మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ భూమికి సంబంధించిన పూర్తి వివరాల గురుంచి ,ఇలా 5 అంశాల గురించి సమాచారం కోసం దరఖాస్తు చేశాను.కానీ ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.అలాగే 07-03-2022 మొదటి అప్పీల్ చేశాను. తర్వాత మున్సిపాలిటీ నిధుల గురించి మాత్రమే కొంతమేర సమాచారం అందించారు కానీ, ఎలాంటి పూర్తి సమాచారం ఇవ్వలేదు.తర్వాత రెండవ అప్పీల్ చేశాను. సమాచార హక్కు చట్టం కమిషనర్ గారి నుంచి నారాయణపేట మున్సిపాలిటీ కమిషనర్ గారికి జూలై 18 వ తారీకు రోజున సమాచార హక్కు చట్టం కమిషనర్ గారి ముందర హాజరుకావాలని నోటీస్ అందింది. %ఝుంవ% నెంబర్ : 1518/%జా×జ-ఎవీ%/2023.ఇలా సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గజలప్ప,నారాయణపేట అసెంబ్లీ ప్రెసిడెంట్ గణేష్,అసెంబ్లీ ఉపాధ్యక్షులు సంధ కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కృత్రిమ మేధస్సు (ఎ ఐ) శిక్షణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, జులై 15 (ప్రజా జ్యోతి):** పిల్లలకు బాల్యం నుంచే కంప్యూటర్ విద్య పై పట్టు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన కృత్రిమ మేధస్సు (ఎ ఐ) శిక్షణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కొత్తకోట మున్సిపాలిటీలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్దమందడి మండలంలోని మనిగిల్ల గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి 3-5వ తరగతి విద్యార్థులకు నేర్పిస్తున్న కృత్రిమ మేధస్సు శిక్షణ తరగతులను కలెక్టర్ తనిఖీ చేశారు. కంప్యూటర్ పై విద్యార్థులు చేస్తున్న లెక్కలను నిశితంగా పరిశీలించారు. జిల్లాలో ఎన్ని పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఎ.ఐ) శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు? ఎన్ని కంప్యూటర్లు ఉన్నాయి? ఎంతమంది విద్యార్థులు నేర్చుకుంటున్నారు అనే వివరాలను జిల్లా విద్యా అధికారిని వివరాలు అడిగారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఒకే ప్రాంగణంలో ఉన్న 11 పాఠశాలల్లో 3-5 వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు డి. ఈ ఓ తెలిపారు. అదేవిదంగా 6 నుంచి 12వ తరగతి కె .జి.బి.వి, మోడల్ స్కూల్ విద్యార్థులకు ఖాన్ అకాడమీ కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సమస్య లేకుండా నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని, విద్యార్థులు కృత్రిమ మేధస్సు శిక్షణ తీసుకునేటప్పుడు హెడ్ సెట్ తప్పకుండా పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఇచ్చిన యూజర్ ఐ.డి ఎవరికి వారే వాడే విధంగా చూడాలని సూచించారు. పదవ తరగతి లెక్కల సబ్జెక్ట్ బోధించడానికి ప్రత్యేకంగా రూపొందిచిన హ్యాండ్ బుక్ విద్యార్థులకు అందరికీ ఇచ్చారా? హ్యాండ్ బుక్ ప్రకారం లెక్కల పాఠాలు బోధిస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని, ఈ సంవత్సరం లెక్కల సబ్జెక్ట్ లో ఒక్క విద్యార్థి ఫెయిల్ కావడానికి వీలులేదని సూచించారు. అనంతరం అక్కడే కొత్తగా నిర్మిస్తున్న పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణం నిర్ణీత గడువు లోగా పూర్తి చేసేవిధంగా చూడాలని కాంట్రాక్టర్ కృష్ణా రెడ్డిని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మమ్మద్ అబ్దుల్ ఘని, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పెద్దమందడి తహసీల్దార్ సరస్వతి, సి.యం.ఓ మహానంది, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కోయిల్ సాగర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

– కుడి ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు







**దేవరకద్ర జూలై 15 ప్రజా జ్యోతి** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మధ్య తరహా భారీ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ సాగర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారము మండల పరిధిలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద ఆయకట్టు పంటలకు కుడి, ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. పాలమూరులో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లనే జిల్లా సస్యశ్యామలంగా ఉందని, పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ పాలమూరు జిల్లా లో ఒక్క ఎకరాకు అదనంగా సాగు నీరు ఇవ్వలేదని ఆయన అన్నారు.కోయిల్ సాగర్ పెండింగ్ పనులు పూర్తి చేసి సంవత్సరంలో అదనంగా 50 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని హరీష్ రావు మాట తప్పారని తెలిపారు, కనీసం ఐవిఆర్ సెల్ కంపెనీ ద్వారా కాల్వ మరమత్తు పనులు చేయించలేదని, కోయిల్ సాగర్ కు కూత వేట దూరంలో ఉన్న అడివి అజిలాపూర్ గ్రామానికి సాగునీరు ఇవ్వలేదని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు 32 కోట్ల నిధులు మంజూర్ చేసిందని, కోయిల్ సాగర్ కాలువ మరమ్మత్తు, లైనింగ్ పనులకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని త్వరలో కాలువల లైనింగ్, మరమ్మత్తు పనులను పూర్తి చేస్తామని, మన్యం కొండ, హాజిలాపూర్ రిజర్వాయర్ నిర్మాణం సంబంధించి ప్రభుత్వం త్వరలో ఆర్థిక అనుమతులు ఇస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నిర్మించి 60 ఏళ్ళు గడుస్తున్న చెక్కుచెదరలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఏడాదికే పగుళ్లు వచ్చి, కుంగిపోయిందన్నారు. కాళేశ్వరం పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందన్నారు.ప్రకృతి సిద్ధంగా కొండల నడుమ ఆహ్లాదకరమైన, అద్భుతమైన వాతావరణంలో కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ ఉందన్నారు, గత బిఆర్ఎస్ పాలనలో కోయిల్ సాగర్ ను పట్టించుకునే నాథుడు లేక పర్యాటక రంగంలో వెనకబడిపోయిందన్నారు, కోయిల్ సాగర్ ప్రాజెక్టును పర్యాటక స్థలంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికే మూడు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని ఆయన అన్నారు. అదేవిధంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద చేపల ఉత్పత్తి కేంద్రం పడావు పడిందని, దానికి సంబంధించి ఇప్పటికే సంబంధిత మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లామని, ఈ సందర్భంగా చేపల ఉత్పత్తి కేంద్రాన్ని ఆధునికరించడానికి మంత్రిగారు సానుకూలత వ్యక్తం చేశారు. చివరి ఆయకటి వరకు నీటిని వదలడం జరుగుతుందని ఆయన తెలిపారు. కుడి ఎడమ కాల్వ ద్వారా 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందనిఅధికారులు తెలిపారు. ఏదిని రైతులు పంట పొలాలకు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు కార్యకర్తలు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల జూలై15(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు.మంగళవారం ధరూర్ మండలంలోని ఉప్పేరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది హాజరు రిజిస్టర్,ప్రసవాల రిజిస్టర్,స్టాక్ రిజిస్టర్,తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతి రిజిస్టరులో సక్రమంగా పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రికి ప్రతి రోజు రోగులు ఎంతమంది వస్తున్నారు,ఇన్ పేషంట్స్ వివరాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని,విధుల్లో సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించి,గర్భిణుల నార్మల్ ప్రసవాలు నిర్వహించి,ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఆదేశించారు.ప్రతి గర్భిణి ప్రసవ తేదీకి అనుగుణంగా డెలివరీ క్యాలెండర్‌ను ఖచ్చితంగా రూపొందించి,అవసరమైన వైద్య సదుపాయాలు సమయానికి అందించాలని అన్నారు.అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఈ ప్రాంతానికి ఒక ఆంబులెన్స్‌ను త్వరితగతిన కేటాయిస్తామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.ఫార్మసిస్టు మందుల నిల్వలను జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. టీకాలు ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం సమయానికి వేయాలని సూచించారు. ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడం కోసం ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, డాక్టర్లు రాజు,కృష్ణవేణి,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నర్వలో ఘనంగా బోనాల పండగ





**నర్వ జులై 15 ( ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు యామ్ కి, లక్కరు దొడ్డి, జగనపల్లి గ్రామాలలో, బోనాల పండుగను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మహిళలు, కురుమ యాదవులు బోనాల గుంపుతో భారీ ఎత్తున ఆయా గ్రామాల నుండి ఊరేగింపుగా యాంకి పోలమ్మ గుడి వద్దకు బయలుదేరారు, రైచూర్ నుండి తెచ్చిన పూల తోరణాలతో తాళ మేళాలతో డోలు బజాజ్ ఇస్తూ యాం కి పోలమ్మ గుడి వద్దకు చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు, ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల కురుమ యాదవ సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## ఆటో కార్మికుల సమస్యలపై ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన భగత్ సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు గువ్వలపల్లి కొండన్న






**ధన్వాడ, జులై 15 (ప్రజా జ్యోతి):** ధన్వాడ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షుడు గువ్వలపల్లి కొండన్న మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికుల ఎన్నికల ముందు ప్రతి సంవత్సరంకు 12 వేల రూపాయలు అందిస్తామని ఇంతవరకు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఆట కార్మికులకు జీవన ఉపాధి కొరకు యువత నిరుద్యోగులుగా ఉ ద్యోగాలు లేక జీవన ఉపాధి కొరకు ఆటోలను వివిధ ప్రవేట్ రుణాల ద్వారా తెచ్చుకొని జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం ఎన్నో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి నేటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఆటో కార్మికులకు ప్రమాదవశాత్తు 10 లక్షల బీమా పథకం అంగవైకాలానికి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని అమలు చేయాలి కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వం ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలి పక్కా ఇల్లు మంజూరు చేయాలి అని వివిధ డిమాండ్లతో వినతి పత్రం మండల తాసిల్దార్ సింధుజ కు అందజేశారు.ఈ యొక్క సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి అందజేస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు సంతోష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ ఆటో డ్రైవర్లు పూజారి శ్రీరామ్. ఏం ఏ మసూద్.నీరటి ఉషనప్ప.డి రాఘవేందర్. నీరటి ఆంజనేయులు. జగదీష్. తదితరులు పాల్గొన్నారు.

## బోరు వేసి తాగునీటి కొరత తీర్చిన మంత్రి వాకిటి శ్రీహరి

– అభినందనలు తెలిపిన ఉందే కోడ్ గ్రామస్తులు





**నర్వ జులై 15 (ప్రజా జ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని ఉందే కోడ్ గ్రామంలో ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో గ్రామంలో వేసిన నూతన బోరుకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మండల ఎంపిడివో శ్రీనివాస్ లు కలసి మోటార్ బిగించి స్విచ్ ఆన్ చేసి ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ గ్రామంలో గత కొంతకాలంగా గ్రామ ప్రజలకు త్రాగునీరు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి మండల నాయకులు తీసికెళ్లడంతో స్పందించి ఎమ్మెల్యే తన నిధులతో బోరు మోటర్ వేయించారు. ప్రస్తుతం ఉందేకోడు గ్రామ ప్రజలత్రాగునీరు ఇబ్బందులు తెలుసుకొని త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి కి గ్రామస్తులు అభినందనలు తెలిపారు మరియు మండల నాయకులు.గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ.మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప.జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి.నాయకులు వివేక వర్ధన్ రెడ్డి. కృష్ణారెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ గౌడ్. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొండప్ప. నాగప్ప. ఉమాపతి. జంగంరెడ్డిపల్లి రాజారెడ్డి. రవీందర్ రెడ్డి. వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు. గ్రామ పెద్దలు. ప్రజలు పాల్గొన్నారు.

## మురికి నీటిని తొలగించండి

**దేవరకద్ర జులై 15 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాలో ఉన్న కట్టెల మిషన్ రాజు ఇంటి సమీపంలో మురికి కాల్వను శుభ్రం చేయాలని ఆ ప్రాంతం వారు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.



మురికి కాల్వలో నీరు విపరీతంగా పేరుకొని పోవడంతో ఈగలు దోమలు వస్తున్నాయని దాని వలన దుర్వాసన వేద జల్లుతుందని ప్రజలు అంటున్నారు. ఇటీవల దేవరకద్ర మున్సిపాలిటీ జిల్లా కలెక్టర్ సందర్శించినప్పుడు వీధులన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాలను అధికారులు పాటించి అపరి శుభ్రతగా ఉన్న డ్రైనేజీ కాలువను శుభ్రం చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పాల రంజీత్ నియామకం





**వరంగల్ సిటీ, జూలై 15 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన పాల రంజిత్ నియమితులయ్యారు. మంగళవారం బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సమావేశంలో పాల రంజిత్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి,హక్కుల కోసం పనిచేయాలని సూచించారు. అనంతరం పాల రంజిత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి పదవి రావడానికి కృషిచేసిన బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసం సురేష్, మహిళా రాష్ట్ర కన్వీనర్ గుంటి స్వప్న, రజిత, సంజీవ్ కుమార్ తదితరులకు రంజిత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం



**వరంగల్ సిటీ, జూలై 15 (ప్రజాజ్యోతి) :** యువ పరివర్తన్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. అకాడమీ ఏరియా మేనేజర్ కే నరేష్ ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ వరకు పెద్ద ఎత్తున యువకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందడంలో యువ పరివర్తన్ అకాడమీ సహాయపడుతుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ %ఇ% కమ్యూనికేషన్స్ వంటి సాంకేతిక నైపుణ్యం పెంపుదలకు కృషి చేస్తున్నది. ఈ విధంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో యువ పరివర్తన్ అకాడమీ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. 18నుండి 35ల మధ్య వయసు గల నిరుద్యోగ యువతీ యువకులకు అనేక రంగాల్లో శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్మెంట్స్ సైతం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా మేనేజర్ కే నరేష్, సెంటర్ మేనేజర్ మౌనిక, రంజిత్, భాస్కర్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తొర్రూరు, జులై 15 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. పలు కార్మిక సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీఖున ఇచ్చినట్టుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల 5వ తారీఖున వేతనాలు అందించాలని కోరారు. రెండు నెలలు మూడు నెలలకోసారి వేతనాలు ఇవ్వడం వల్ల ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు. సబ్బులు, కొబ్బరి నూనెలు ఇతర రక్షణ సామాగ్రి అందించాలని వారు కోరారు. ప్రతినెల పిఎఫ్ చెల్లించాలని, ఈఎస్ఐ కార్డు అందించాలని రవి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ వీలైనంత తొందరలో ఈ సమస్యలు పరిష్కరణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల మహేందర్ యూనియన్ తొర్రూర్ అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, కరెంటు సోమయ్య, నరసింహ, యాకయ్య ,నరేష్, రాజు, మహేష్ ,శ్యామ్, వెంకన్న, యాకయ్య ,వెంకన్న, ఎల్లయ్య, మురళి ,నరసమ్మ ,ఉపేందర్ వెంకన్న ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి

- ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి
- వన మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి జూలై 15 ప్రజా జ్యోతి :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో వనమహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని,ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని వృక్షో రక్షతి రక్షితః అని తెలిపారు, ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,సహజ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు,ప్రతి ఒక్కరూ విధిగా ఇండ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో కిషన్ స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కామ్యా నాయక్ సీనియర్ నాయకులు యాదగిరి, నంగునూరు అశోక్ మహేందర్ రెడ్డి, నరసింహమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మునిత,కృష్ణమాచారినాయకులు పార్టీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి దేవాదుల కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలి



**భీమదేవరపల్లి ,జూలై 15 (ప్రజాజ్యోతి) :** రెండు రోజుల్లో ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి దేవాదుల నార్త్ కెనాల్ ద్వారా సాగు నీటిని విడుదల చెయ్యాలనీ రైతులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ విలేకరులతో మాట్లాడుతూనీటిని విడుదల చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తాం అన్నారు.హనుమకొండ జిల్లా, చింత గట్టు క్యాంపు కార్యాలయంలో ఎస్ఈకి వినతి పత్రం అందజేశారు.ధర్మసాగర్ నార్త్ కెనాల్ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని లేదంటే ఎల్కతుర్తి, భీమదేవరపల్లి రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అన్నారు.రైతులు నార్లు పోసుకొని నెలరోజులు గడుస్తున్న దేవాదుల నీళ్లు రాక నార్లు ముదిరిపోతున్నవి. ఎండిపోతున్నాయి. నీటి ఎద్దడి కారణం చే పత్తి పంట, మక్క పంట ఎండిపోతున్నాయి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కంట కన్నీళ్లు పెట్టిస్తుంది.గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో సమయానికి నీళ్లు వదిలేవారని చెప్పారు. గత పది సంవత్సరాల్లో రైతులు ఎన్నడూ రోడ్డెక్కిన పరిస్థితి లేదన్నారు. దేవాదుల నార్త్ కెనాల్ నుండి సాగునీటిని విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్, సీనియర్ నాయకులు గద్ద కుమార స్వామి గారు మరియు రైతులు కొండూరి పరమేశ్వర్, నేతుల కొమురయ్య, గద్ద కుమారస్వామి, పెట్టం కుమారి మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించండి: కలెక్టర్ స్నేహ శబరీష్

- మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల తనిఖీ..! - ప్రభుత్వ హాస్పటల్లో మెరుగైన సేవలు అందించాలి..!
- వన మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..! - మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్..!

**కమలాపూర్ జులై 15 ప్రజా జ్యోతి :** హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరిష్ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్, రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు.ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎంలతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి, ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవోని ఆదేశించారు. కమలాపూర్‌లో ఏఏ రకముల టెస్టులు చేయడం జరుగుతున్నది అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు విద్యార్థులతో కల్పిస్తున్న సదుపాయాలు ఆహారం మంచినీటి వసతి హాస్టల్ వసతి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో నాణ్యమైన ఆహారాన్ని విద్యని అందించాలని అన్నారు. డార్మెంటరీ, హాస్టల్ లను పరిశీలించారు. హాస్టల్ నిర్వహణలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎమ్మార్వో మారుపాక సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు,ఆర్సిఓ రాజ్ కుమార్ ఎంజెపి ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్ డిసిహెచ్ఎస్ గౌతమ్ చౌహాన్,డిఎం అండెచ్ఓ అప్పయ్య,సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ,హెచ్ఈఓ రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ(బిజెపి) మండల సమావేశం



- మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన
- ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి
- హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గురాల లక్ష్మారెడ్డి
- రాష్ట్ర బీసీ కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్

**ఎల్కతుర్తి జులై 15 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు స్థానికసంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గురాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుడితాడి చిరంజీవిలు హాజరైనారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. స్థానికసంస్థల ఎన్నికలలో మండలం లోని అన్ని గ్రామాలలో వార్డ్ మెంబర్, సర్పంచ్ జడ్పిటిసి స్థానాలను గెలిచే అవకాశముందని, కేంద్రమంత్రి బండిసంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కి ఎనలేని కృషి చేస్తున్నారని ప్రజలు కాంగ్రెస్, తెరాస పట్ల విసిగి పోయి ఉన్నారని భారతీయ జనతా పార్టీ తరపున నిలబడిన ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవడానికి ప్రయత్నించాలని, గ్రామాలలో కాషాయపుజెండా ఎగురవేయాలని అన్నారు. గుర్రాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలదాహార్తి తీర్చేందుకు బోర్లు,నడవడానికి కూడా దారిలేని ఊర్లలో సిసి రోడ్లు కమ్యూనిటీ హాల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి పథంలో కరీంనగర్ ముందుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు శక్తి కేంద్ర ఇంచార్జి లు,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విద్యుత్తు ప్రమాదాల నివారణ కోసం నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ మోటార్లను వాడాలి

- విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం రైతులు నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ కలిగిన మోటార్లనే వాడాలని వర్ధన్నపేట ఏ డి ఈ నటరాజ్ తెలిపారు.
- రాయపర్తిలో విద్యుత్ శాఖడ పొలం బాట కార్యక్రమం
- ట్రాన్స్ఫార్మర్ల వద్ద సిబ్బందికి తెలవకుండా ఎలాంటి పనులు చేపట్టవద్దు.
- ప్రమాదాలకు గురికావద్దు
- ఇండ్లలో బట్టలు ఆరేయడానికి ఐరన్ తీగలను ఉపయోగించవద్దు
- వర్ధన్నపేట విద్యుత్ ఏడిఈ నటరాజ్




**రాయపర్తి జులై 15 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాయపర్తి గ్రామంలో ఉత్తర విద్యుత్తు సంస్థ తెలంగాణ ఆపరేషన్ డివిజన్డవరంగల్ రూరల్ రాయపర్తిరి సెక్షన్‌లో విద్యుత్ శాఖ డపొలం బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గాయపర్తి గ్రామంలో ఎస్ఎస్ 40 దగ్గర పొలం బాట కార్యక్రమం నిర్వహించిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట డివిజన్ ఏ.డి.ఈ నటరాజ్ హాజరై మాట్లాడుతూ రాయపర్తి రైతులు నాణ్యమైన ఐ ఎస్ ఐ మార్క్ గల మోటర్లు మరియు స్టాటర్లు తీసుకోవలెను అని ప్రతి మోటర్కు కెపాసిటర్ బిగించుకోవడం వలన నాణ్యమైన విద్యుత్తు రావడం జరుగుతుంది అన్నారు. దీనివల్ల మీకు ఎలాంటి మోటర్ కాలడం గాని ట్రాన్స్ఫార్మర్ కాలడం గాని జరగదు అన్నారు.అదేవిధంగా మీ యొక్క ట్రాన్స్ఫారం దగ్గర సిబ్బందికి తెలియకుండా ఎలాంటి పనులు చేయకూడదు చేసిన యెడల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుంది కావున అలాంటిది చేయకుండా మీ యొక్క సిబ్బందికి తెలియపరచాలని అదేవిధంగా మీ యొక్క ఇంటి దగ్గర దండం కట్టడానికి ఐరన్ వైర్లు వాడడం గాని చేయకూడదు. చేసిన యెడల విద్యుత్ షాక్ కు గురై మరణించడం జరుగుతుంది. కావున అలాంటిది జరగకుండా భద్రత తీసుకోవడం అవసరం. ఈ యొక్క కార్యక్రమంలో రాయపర్తి ఏ.ఈ.ఈ పెద్ది రవళి సబ్ ఇంజనీర్, విక్రమ్ లైన్మెన్, వెంకన్న రమేష్ మహేష్ శేఖర్ సిబ్బంది కార్యక్రమంలో రైతులు యాకూబ్, వెంకన్న భాస్కర్ బిక్షం రాజు రమేష్ బక్షిత్ ఆయా రైతులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

**రాయపర్తి జూలై 15 ప్రజాజ్యోతి :** మళ్లీ బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది బీసీలకు '42 శాతం' రిజర్వేషన్లకు మద్దతుగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో నిర్వహిస్తున్న సింహగర్జనకు రాయపర్తి మండలం నుండి బయలుదేరి బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసిన రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ములుగురి పున్నమయ్య, కుక్కల భాస్కర్, చిన్నల రాజబాబు, భాషబోయిన సుధాకర్, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, కత్తి సోమయ్య, మాకినేని కృష్ణ రావు, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఊళ్లేంగాల సుధాకర్, నందనబోయిన సాంబాశివ, చెన్నబోయిన యాకయ్య, పుట్ట అశోక్, పుట్ట రాజు, మల్లంపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

### బీసీల సింహగర్జనకు తరలిన టిఆర్ఎస్ నాయకులు



## కొత్తకొండ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు...



**భీమదేవరపల్లి, జూలై 15 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ లో దేవాలయ ఆవరణ లో జరిగిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో నోట్లు 5,23,860 కాయిన్స్ 49514 మొత్తం 5, 73, 374.00 రూపాయలు వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సంజీవ రెడ్డి, స్థానిక నాయకులు పిడి శెట్టి కనకయ్య, పూదరి రవీందర్ గౌడ్, కంకల సదానందం, యాటపోలు శ్రీనివాస్, శ్రీ రాజ రాజేశ్వర సేవా సమితి సిరిసిల్ల, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్, అర్చకులు రమేష్, తాటికొండ వీరభద్రయ్య, నందనంసందీప్, శివకుమార్, శరత్చంద్ర, శ్రావణ్, సిబ్బంది రవీందర్, నారాయణరావు, శ్రీధర్, అనూష, రాజమౌళి, రాజు, రాజేందర్, భక్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య కిట్లు పంపిణీ



**హసన్ పర్తి, జూలై-15(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి 66వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ చేతుల మీదుగా పంపిణి చేశారు. మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్మికుల ఆరోగ్య భద్రత కోసం ఈ కిట్లను అందించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న కార్మికులు నిజమైన యోధులు. వారి ఆరోగ్యం మనందరి బాధ్యత" అని అన్నారు. కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్, కార్మికులు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా విధులలో చేరిన ఎమ్మార్వో ప్రసాద్ రావుకు చిరు సన్మానం

- మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా రిపోర్టర్లు
- రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి జులై 15 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రం లోనీ ఎమ్మార్వో కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో ప్రసాద్ రావుకు తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఎల్కతుర్తి మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా రిపోర్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రజలందరి సమస్యలు అన్ని విధాల పరిశీలించి ప్రతి ఒక్కరికి సహకరించి వారి వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో ప్రసాద్ రావు కు తెలియజేశారు, నూతనంగా విధులలో చేరిన ఎమ్మార్వో మా పరిధిలో సమస్యలు పరిశీలించి సాధ్యమైన తొందరలో వారి వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా రిపోర్టర్స్ శ్రీ రామోజు సతీష్ చారి, కందుకూరి రాజు, నార్లగిరి మహేందర్, కందుకూరి మహేష్ చారి, అంబాల బాబు, సీనియర్ అసిస్టెంట్ నెహ్రూ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోదాడి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగింది

- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహణ
- సీఎం రేవంత్ రెడ్డి ప్రజా రంజకమైన పాలన సాగిస్తున్నారు.
- యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ధర్మల శ్రీకాంత్



**కమలాపూర్ జూలై 15 ప్రజాజ్యోతి :** ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని హుజురాబాద్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధర్మల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం ఇన్ చార్జి ఒడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ధర్మల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల్లో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని హర్షం వ్యక్తం చేశారు. రేషన్ కార్డుల పంపిణీ, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం, రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతు రుణమాఫీ చేయడం రెండేళ్ల పాలనలో ఎన్నో ప్రజా రంజకమైన విధానాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. కమలాపూర్ బస్టాండ్ ప్రాంతంలో పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్,డాక్టర్ మౌటం కుమారస్వామి, తడక శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి పైసా శరత్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, కెత్తే రవి, పోడేటి బిక్షపతి,పుల్ల శోభన్ బాబు, పరశు రాము, బొల్లం రాజీ రెడ్డి,తిరుపతి రెడ్డి, ఇనుగాల బిక్షపతి,వాసాల శ్రీనివాస్,ఆకినపల్లి బిక్షపతి, సముద్రాల కృష్ణ, లింగయ్య, , ఆడెపు శ్రీకాంత్, మండల యువజన శాఖ ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, ఎంబడి తేజ, నవీన్, సత్యపాల్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, వసతి గృహాలు పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):

జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పాఠశాల





ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందించే భోజనం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. భోజనం, పారిశుధ్య లోపం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భోజనం,పారిశుధ్యం ఈ రెండు అంశాలపై పూర్తి శ్రద్ధ నిబద్ధతతో పనిచేయాలని, వంట గదులు, డైనింగ్ తో పాటు, పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన ఆట వస్తువులు ,ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు.భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గుర్రంపోడు మండల ప్రత్యేక అధికారి , జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,డీఈఓ బిక్షపతి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ యాదగిరి, డి ఈ పరమేష్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి విజయశ్రీ, ఇతర అధికారులు ఉన్నారు.

## కస్తూరిబా పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య.

**చున్నితో ఆత్మహత్య చేసుకున్న పదవ తరగతి విద్యార్థిని..**

నడిగూడెం, జులై 15, ప్రజా జ్యోతిబీ

ఉరి పెట్టుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తనుషా మాహలక్ష్మి అను విద్యార్థినిచున్నీతో ఫ్యాన్ కు ఉరి పెట్టుకొని కొనీ ఆత్మహత్య చేసుకున్నది. సోమవారం అర్ధరాత్రి తనుషా మహాలక్ష్మి తన తోటి విద్యార్థిని చున్నీ కావాలని అడిగిందని తెలిపారు. ఇలా ఆత్మహత్య కోసం అడిగింది అని అనుకోలేదని విద్యార్థిని తెలిపారు. తన పక్కన పడుకున్న విద్యార్థిని తెల్లవారుజామున లేచి చూసేసరికి తనుషా మహాలక్ష్మి కనిపించకపోవడంతో క్లాస్ రూమ్ లో గాలించగా తన తరగతి గదిలో చున్నితో ఫ్యాన్ కురేసుకొని వేలాడుతూ కనిపించిందని వెంటనే నైట్ వాచ్మెన్ బుచ్చమ్మ కు తెలపడంతో వాచ్మెన్ నైట్ డ్యూటీ చేస్తున్న ఉపాధ్యాయురాలు సునీతకు తెలిపారు. జరిగిన విషయాన్ని ఉపాధ్యాయురాలు సునీత పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణకు, తెలియజేయడంతో వారు పై అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న డీఈవో అశోక్ హుటా హుటిన పాఠశాలకు చేరుకొని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్సై జి అజయ్ కుమార్ తో కలసి ఆత్మహత్య గల కారణాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మునగాల మండలం,కలకోవ గ్రామానికి చెందిన నిమ్మ వెంకటేశ్వర్లు వసుంధర దంపతుల కుమార్తె అయిన తనుషా మహాలక్ష్మి నడిగూడెం లోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఏడవ తరగతి చేరి ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నది. చదువులో ముందుండే విద్యార్థిని ఆకస్మాత్తుగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నదోనని తెలియటం లేదని ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు తెలిపారు. విద్యార్థిని మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పాఠశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



## పంటలకు నీటిని విడుదల చేయాలి

### -కే.వి.కే రైతు మిత్ర సూర్యాపేట జిల్లా ప్రదాన కార్యదర్శి సుంకర పుల్లారావు

అనంతగిరి,జులై15( ప్రజా జ్యోతి ):

నాగార్జున సాగర్ కాలవ నుంచి నీటిని విడుదల చేస్తే రైతులకు మేలు జరుగుతుందని కే.వి.కే రైతు మిత్ర జిల్లా ప్రదాన కార్యదర్శి సుంకర పుల్లారావు అన్నారు. కోదాడ నియోజకవర్గంలో ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమైందని చాలా చోట్ల రైతులు వరి నాట్లు వేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సాగర్ నీళ్లు అవసరం ఉంటుందని చెప్పారు. కానీ ఇప్పటివరకు నీరు విడుదల చెయ్యకపోవడం దారుణమని మండిపడ్డారు సాగర్ కాలవ నుండి నీటిని విడుదల చేస్తే రైతులకు ప్రయోజనం చేకూరనుందని ప్రతిసారి ముందస్తుగా నీటిని విడుదల ప్రారంభమయ్యేది కానీ ఈసారి మాత్రం జాప్యం జరగడంతో రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు ప్రస్తుతం కొందరు రైతులు బోరు బావలను నమ్ముకొని పంటలను సాగు చేస్తున్నారని



సాగర్ కాలువ నుండి నీటిని విడుదల చేస్తే ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గం రైతులకు మేలు జరుగుతుందని అదేవిధముగా చాకిరాల మేజర్ నిండి నడిగూడెం,అనంతగిరి మండలాల రైతులకు ప్రయోజనకరంగా ఉ ంటుందని తెలియజేశారు చాకిరాల మేజర్ రిజర్వాయర్ నిండి దిగువన ఉన్న కాలువలకు నీరు విడుదల చేస్తే రెండు మండలాల్లో చాలా చెరువులు నిండుతాయని చెప్పారు ఈసారి కూడా త్వరగా నీళ్లు వదిలితే రైతులకు ఉపయోగంగా ఉ ంటుందని పేర్కొంటున్నారు నాగార్జునసాగర్ నుంచి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ కు నీటిని వదిలారు కానీ కొత్తగూడెం మేజర్ కాలువకు మాత్రం నీటిని విడుదల చేయడం లేదని అన్నారు తక్షణమే ప్రభుత్వ అధికారులు నాయకులు స్పందించి నీటిని విడుదల చేసి రైతులు పంటలు సాగు చేసే విధంగా చూడాలని సుంకర పుల్లారావు కోరుతున్నారు.

## మహిళలు చిన్న చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చు

### ఆత్మస్థైర్యంతో మంచి ఆలోచన, పెట్టుబడి, నిబద్ధతతో వ్యాపారాలను ఏర్పాటు చేసి సమాజంలో పెద్ద వ్యాపారవేత్తలుగా రాణించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి): మహిళలు చిన్న చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.





ఇందుకు ప్రభుత్వం, బ్యాంకులు చేయూతనిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మస్థైర్యంతో మంచి ఆలోచన, పెట్టుబడి, నిబద్ధతతో వ్యాపారాలను ఏర్పాటు చేసి సమాజంలో పెద్ద వ్యాపారవేత్తలుగా రాణించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆమె చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్న ఫాషన్ రంగంలో రాణిస్తున్న నాయిక ఫౌండర్ ఫల్గుణి నాయర్, అలాగే పిజ్జా తదితర వ్యాపారాలు ప్రారంభించిన వ్యాపారవేత్తలు ముందుగా చిన్నగా వ్యాపారాలు మొదలుపెట్టి ప్రస్తుతం కోట్లాది రూపాయల వ్యాపారాలు చేస్తున్నారని, వీరందరినీ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సూక్ష్మ, చిన్న మధ్య తరహా వ్యాపారాల, సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఉద్దేశించి నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఒకరోజు అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి కంటే ప్రైవేటు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారే ఎక్కువ మందికి సహాయం అందించవచ్చని ,అంతేకాక ఎక్కువ మందికి మేలు చేయవచ్చు అని చెప్పారు. ఎంఎస్ఎంఈ ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించే అవకాశాలు ఉన్నాయని, ముద్ర లోన్లు, పీఎంఈజీపి కింద వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేతివృత్తులు,చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని, వ్యాపారాల నిర్వహణకు బ్యాంకులు పెట్టుబడిగా లోన్లు మంజూరు చేస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అంతేకాక ప్రభుత్వం సైతం ఆర్థిక సహాయంతో పాటు ,శిక్షణ కార్యక్రమాలను ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,తదితరులు పాల్గొన్నారు.

## 100 కేవిఎ ట్రాన్స్ఫార్మర్ ను వెంటనే బిగించాలి

### ట్రాన్స్ఫార్మర్ కోసం ఏర్పాటు చేసిన కాళీ దిమ్మె దగ్గర నిరసన బిజెపి నాయకుడు చికిలంమెట్ల అశోక్

చిట్యాల జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల మున్సిపాలి 10 వ వార్డులో లో గత కొద్ది సంవత్సరాల నుండి “లో వోల్టేజ్ సమస్యతో అనేక మంది పేద మధ్యతరగతి ప్రజల ఇళ్లల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు ఫ్యాన్లు, మోటర్లు, ఫ్రిడ్జు, లైట్లు, కూలర్లు, ఏసీ లు మొత్తం తిరగక, నడవక, వెలుగక తరచూ కాలిపోయి తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం సంబంధిత అధికారులకు గత కొన్ని సంవత్సరాల నుండి (100 కే వి) ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరగా మంజూరు చేశారు. మంజూరైన 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ బిగించడంలో నెలలు గడుస్తున్నా బిగించకపోవడం వల్ల ఇంకా నష్టం జరుగుతుంది. ట్రాన్స్ఫార్మర్ బిగించకపోవడాన్ని ప్రభుత్వం, అధికారుల తీరుకు నిరసనగా మంగళవారం చిట్యాల లో పాత శివనేని గూడెం రోడ్డుకు ఉన్న ఎల్లమ్మ గుడి దగ్గర ఖాళీగా నిరుపయోగంగా ట్రాన్స్ఫార్మర్ కోసం ఏర్పాటుచేసిన దిమ్మె దగ్గర పదో వార్డు ప్రజలు నరాముల లక్ష్మీనరసింహస్వామి,



గుండగోని మల్లయ్య, కొత్తకొండ శోభ, ఎర్ర రాధిక,పురం పార్వతమ్మ, నరసింహ, సత్తయ్య, వెంకటయ్య ల తో కలిసి బిజెపి నాయకులు చికిలం మెట్ల అశోక్, కన్నబోయిన మహలింగం యాదవ్, కందాటి చంద్రారెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ బిగించాలని లేనట్లయితే పదో వార్డు ప్రజలతో కలిసి ట్రాన్స్ఫార్మర్ బిగించేంతవరకు ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని బిజెపి నాయకులు చికిలం మెట్ల అశోక్ అన్నారు.

## క్రీడాకారులు వదంతులను నమ్మవద్దు

కోదాడ టౌన్, జూలై 15 (ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు నూతనంగా కమిటీని ఎన్నుకున్నట్లు వస్తున్న వదంతులను క్రీడాకారులు నమ్మవద్దని రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు షేక్ బాగ్దాద్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు అధ్యక్ష కార్యదర్శి నియామకాల కు సంబంధించి రాష్ట్ర అసోసియేషన్ నుంచి ఎటువంటి అధికారిక నియామక ఉత్తర్వులు రాకుండానే జిల్లాకు చెందిన పలువురు నియామకం అయినట్లు ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకోవడంతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు కూడా వారి యొక్క తప్పుడు ప్రచారాలకు వాడుకుంటున్నారు. జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు అయోమయానికి గురవుతున్నారని ఇటీవల తాము రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నాయకులని జాతీయ కబడ్డీ క్రీడాకారులు కలవగా వారు మాట్లాడుతూ తాము సూర్యాపేట జిల్లాకు సంబంధించి ఎటువంటి అధ్యక్ష, కార్యదర్శులు నియామకలకు అధికారిక నియామక ఉత్తర్వులు ఎవరికి జారీ చేయలేదని ఎవరైతే అధ్యక్ష కార్యదర్శులుగా చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారో వారి నియామకాలు చెల్లవని క్రీడాకారులు ఎటువంటి అయోమయానికి, అపోహలకు గురిగావద్దని తెలియజేశారు. ఈ నియామకాల గురించి ఆరా తీసిన క్రీడాకారులను కొంతమంది వ్యక్తులు ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు గురి చేస్తున్నారని క్రీడాకారులు తెలిపారు.



షేక్ బాగ్దద్
9392524318

## పదివేల ఆర్థిక సాయం అందజేత

### సలీమ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):

నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2 వా వార్డులో అయూబ్ నగర్ కు చెందిన ఎస్ కె సలీమ్ (38) అనారోగ్యంతో మరణించడం జరిగింది. సలీమ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని చెప్పిన మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, అనంతరం వారి



కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఎస్కే కరీం, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, గంటా శ్రీనివాస్ రెడ్డి, సిలివేరు శేఖర్, రేముడాల మధు, పాల శివ, కుక్కల దిలీప్ (టిల్లు) , సంత్ సింగ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

చిట్యాల జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):

నల్గొండ జిల్లా, చిట్యాల లోయల స్కూల్ లో 2007 – 2008 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు తమ బ్యాచ్ సొంత డబ్బులతో, చిట్యాల మండలం, వనిపాకల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు, చిట్యాల మున్సిపల్ పరిధిలో ఉర్దూ మీడియం పాఠశాలలో 20 మంది విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ




సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కూల్ బ్యాగులు విద్యార్థులకు పంపిణీ చేసినందుకు చాలా సంతోషకరమని అభినందించారు. విద్యార్థులు కూడా అంకితభావంతో చదువుకొని తమ తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన వారు సయ్యద్ ఇమ్రాన్, ఏనుగు రామకృష్ణారెడ్డి, బోయ సురేష్, బొప్పని లవ కుమార్, యాస రాజశేఖర్ రెడ్డి, మిడిదొడ్డి కరుణాకర్, పాఠశాలల ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మెసెంజర్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి,జులై,15(ప్రజాజ్యోతి)

:మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో ఖాళీగా ఉన్న మెసెంజర్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోస్ట్ కోసం ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు మండల వనరుల కేంద్రం నాంపల్లిలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు.

## నల్గొండ ను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం

నల్గొండ జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):

నల్గొండ ను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉ మ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని, వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కాలేజీ, స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ, రిజిస్ట్రార్, పాలక



సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని, ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్నందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ, ఎల్ ఎల్ బి, ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి, అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, సాంకేతిక, ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన, మహాత్మగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల హక్కుల రక్షణకై ఐక్య

## పోరాటాలకు సిద్ధం కావాలి: ప్రజా సంఘాల పిలుపు



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 15.** మంగళవారం బాన్సువాడ టౌన్ లో ప్రజా సంఘాల సిఐటియు అధ్వర్యంలో సమావేశం అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికోట్టాడానికి ప్రజలు కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకెళ్తున్నారు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈరోజు రైతులు రైతు కూలీలు దేశవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి పాటి స్థానంలో లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు లాభాల కోసమే బిజెపి ప్రభుత్వం అమలు చేస్తుందని పిలుపునిచ్చారు కార్మికులు దశాబ్దాల పాటు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్చిన్నం చేసే చర్యలకు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్ బాన్సువాడ నాయకులు , ఖలీల్ రవీందర్ మహాదేవి చాంద్ ఆసిఫ్ ఖాన్ మంజుల రాజు మహేందర్ వేణు లావణ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ సిబ్బందికి

## కండ్లజోళ్ళు అందజేత: కిషోర్




**బీర్కూర్ ప్రజాజ్యోతి ఆర్ సి 15 జులై బాన్సువాడ** బీర్కూరు మండల కేంద్రంలో లయన్ సభ్యులు డి సి లయన్ కిషోర్ బీర్కూర్ లో గల గ్రామ పంచాయితీ సిబ్బంది కి సపాయి పని చేసేవాళ్ళకు, 6 గురికి 3000 వేల రూపాయలు విలువ గల కళ్లద్దాలు ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా కిషోర్ కు లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైద్యులు సతీష్ ,అధ్యక్షులు సితలె రమేష్, లయన్స్ డి సి కిషోర్, జోన్ ఛైర్మెన్ సంతోష్ పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో వన మహోత్సవం





**కామారెడ్డి ప్రతినిధి జూలై 15. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్(బాలికలు) లో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలతో కలిసి మొక్కలు నాటిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత, బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే పోచారం










**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 15.** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి, ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'వన మహోత్సవం-2025' కార్యక్రమంలో బాగంగా అటవి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలను నాటిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,అటవీ శాఖ సబ్ డీఎఫ్ఓ, బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్ , ఎస్ ఆర్ ఎన్ కె కాలేజ్ ప్రిన్సిపల్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, కాలేజ్ అధ్యాపకులు, ఇతర అధికారులు, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎస్ఆర్ యాన్ కె కాలేజ్, నర్సింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు.తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల రూ.6 వేల పెన్షన్ హామీ ఏమైంది..?

### - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ



**ఎల్లారెడ్డి జూలై 15 (ప్రజా జ్యోతి)** వికలాంగులను మోసం చేయడమే కాకుండా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికుల పెన్షన్ రూ.4 వేల వరకు పెంచుతామని మోసపూరిత హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా, పట్టించుకున్న నాథుడే లేరని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మంథని సామెల్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రాంగణం వద్ద వికలాంగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ విలేకరులతో మాట్లాడుతూ..బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని అన్నారు. ఎన్నికల ముందు వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటతప్పిందన్నారు.వికలాంగులను మోసం చేయడమే కాకుండా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికుల పెన్షన్ రూ.4 వేల వరకు పెంచుతామని మోసపూరిత హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా.. పట్టించుకున్న నాథుడే లేరని అన్నారు. స్థానిక సంస్థలు, మరి ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్తాం**


పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 13న వికలాంగుల మహాగర్జన కార్యక్రమాన్ని హైదరాబాదులో లక్షలాది మందితో చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రేపటినుండి ప్రభుత్వానికి వివిధ రూపాల్లో నిరసన తెలుపనున్నట్లు ఆయన వెల్లడించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 18న ఉమ్మడి నిజామాబాద్ లోని లక్ష్మీ కళ్యాణం మండపంలో జరిగే సన్నాక సదస్సుకు హాజరవుతారని అన్నారు.

**స్పందించకుంటే మహాగర్జనే**

ప్రభుత్వంపై వివిధ రూపాల్లో నిరసన తెలుపుతామని, పట్టించుకోక ఉదాసీనత వైఖరి అవలంబిస్తే.. తాడోపేడో తెలుసుకోవడం కోసం ఆగస్టు 13న ఎల్బీ స్టేడియంలో లక్షలాదిమంది వికలాంగులతో మహాగర్జన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో వికలాంగులు ఆదిమూలం సతీష్, క్రాంతి పద్మారావు, ప్రవీణ్, ఎల్ల బాబు, యాదగిరి,లావణ్య, రాజనర్సు, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఉన్న

## సమస్యలను పరిష్కరించాలి: యూఎస్ఎఫ్ఐ





**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 15:** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కసాబ్ గల్లి లో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో సర్వే నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో గల ప్రభుత్వ బాలికల పాఠశాల దాదాపు 6 దశాబ్దాలుగా అనేక వేల మంది విద్యార్థులకు విద్య అందించిన ఒక విద్య కేంద్రం అని అన్నారు.కానీ ఇలాంటి విద్య కేంద్రం ఇప్పుడు సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు.అలాగే గత ప్రభుత్వ హయంలో మన ఊరు మన బడి పథకం కింద సెలెక్ట్ అయ్యింది.అయితే కేవలం పైకప్పు రేకులు మాత్రమే అమర్చారు. మిగతా పనులు చెయ్యటానికి నిధులు రావట్లేదు అని పనులను మధ్యలో ఆపేశారు. దీని వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తామని చెప్పి తీర అధికారంలో వచ్చిన కనీసం విద్యాశాఖ మంత్రినీ కూడా కేటాయించకుండా ఉ ండటం బాధాకరం అని అన్నారు. అలాగే గర్ల్స్ హై స్కూల్ లో విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బాత్రూమ్ కట్టించాలి,అలాగే సరైన ఎలక్ట్రిసిటీ సౌకర్యం లేదు. అలాగే మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి అని డిమాండ్ చేశారు.. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామనీ హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ నగర నాయకులు విశాల్,సచిన్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో సిమెంట్ వాహనం బోల్తా



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జులై 15** జాతీయ రహదారి-161పై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. హైవే సిబ్బంది తెలిపిన వివరాలు.. నిజాంపేట్ మండలం బాచేపల్లి నుంచి పిట్లం మండలం తిమ్మానగర్‌కు సిమెంట్ లోడుతో వెళ్తున్న వాహనం వెల్గనూర్ శివారులోని కొత్త మైసమ్మ సమీపంలో అదుపు తప్పి బోల్తా కొట్టింది. వాహనంలో ముగ్గురు ఉండగా వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిది బాచేపల్లి గా గుర్తించారు. క్రేన్ సహాయంతో వాహనాన్ని బయటకు తీశారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్లో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించిన డాక్టర్లు



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మాక్లూర్ తండా లోని ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఆరోగ్య అవగాహనా సధస్సు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి ఆరోగ్య విస్తరణ అధికారి .శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రతిరోజు ఉదయము సాయంత్రం దంత దావణం చేసుకోవాలని ప్రతి రోజు శుభ్రంగా స్నానం చేయాలని శుబ్రమైన దుస్తులు ధరించాలని, లేదంటే ఒకరి ద్వారా ఒకరికి గజ్జి తామర చర్మం ఇచ్చే అవకాశం ఉ ంటుంది. మరుగుదొడ్డి ఉపయోగించే తర్వాత ఆహారం తీసుకునే ముందు ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రంగా కడుక్కోవాలని చేతులు కడుక్కునే విధానములు వివరించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన నీటిని త్రాగే నీటిని అందించాలని ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ కు సూచించారు. బాలుర, బాలికల హాస్టల్ గదులలో ఏ.సీ.ఎం 5% స్ప్రే సబ్ యూనిట్ అధికారి రాజేందర్ ఆధ్వర్యంలో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ ఉపాధ్యాయులు, డేవిడ్ మండల ఆరోగ్య విస్తరణ అధికారి .శంకర్, మలేరియా సబ్ యూనిట్ అధికారి సి.రాజేందర్ ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ఆరోగ్య కార్యకర్తలు శారదా, కల్పనా, భానుప్రియ ఆశా కార్యకర్తలు జ్యోతి, గ్రామపంచాయతీ కారోబార్ శీను మోబిలాల్ పాల్గొన్నారు.

## ఎస్ఐను సన్మానించి యువ నాయకులు



**మద్నూర్ జూలై 15 ప్రజా జ్యోతి** మద్నూర్ మండల స్థానిక ఎస్ఐ విజయ్ కొండా ఇటీవల జరిగిన కరీంనగర్ జోనల్ పోలీసు విధి నిర్వహణలో భాగంగా రెండు వెండి పథకాలను సాధించారు. దీంతో మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు ఎస్ ఐ విజయ్ కొండా ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువ నాయకులు సిద్దప్ప పటేల్, చేతన్ పటేల్, బలు యాదవ్,భగవాన్ పటేల్, ప్రభాకర్ పటేల్,రాహుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ ప్రొసీడింగ్ కాపీలు అందజేత



**కమ్మర్ పల్లి జులై 15,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలం హాసకోత్తూరు గ్రామంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మరియు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల అందజేసిన కాంగ్రెస్ నాయకులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇట్టి కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడగల ప్రవీణ్ గ్రామ శాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపీడి లింగారెడ్డి మోదిని శ్రీధర్ కుందేటి శ్రీనివాస్ మంద భాగ్య కల్లెడ లత సెక్రటరీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండానే గృహ నిర్మాణాలు



**ఆర్మూర్ జులై 15 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి పెర్కిట్ కోటార్మూర్, విలీన గ్రామాలు అయితే మున్సిపాలిటీ రూపం దాల్చిన నుండి ఈ గ్రామాలు మున్సిపాలిటీ లో విలినం చేశారు. అయితే అప్పుడు గ్రామపంచాయతీ తీర్మానాలను గృహ నిర్మాణాలకు ఇచ్చేది మున్సిపాలిటీగా ఏర్పడ్డ తర్వాత ఆ అధికారలు పూర్తిగా మున్సిపాలిటీ ఆధీనంలోకి వెళ్లిపోయాయి అయినప్పటికీ కొందరు.పాత పద్ధతుల్లోనే గృహ నిర్మాణాలు చేసుకుంటున్నారు.మున్సిపాలిటీ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండానే నిర్మాణాలు పూర్తవుతున్నాయి అయినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు అనుమతులేని గృహ నిర్మాణాలను పరిశీలించి మున్సిపాలిటీ కి వచ్చే ఆదాయాన్ని రాబట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## తెయూ 2వ స్నాతకోత్సవనికి ఏర్పాట్లు పూర్తి

### - వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు
### - భద్రత ఏర్పాట్లను పరిశీలించిన సాయి చైతన్య






**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి జూలై 15:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో రేపు (బుధవారం) జరిగే 2వ స్నాతకోత్సవ ఏర్పాట్లును యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టి. యాదగిరి రావు, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. స్నాతకోత్సవం కోసం ఏర్పాట్లు పూర్తి అయినట్లు వీ సి తెలిపారు. భద్రత ఏర్పాట్లను కమిషనర్ సాయి చైతన్య పరిశీలించారు. స్నాతకోత్సవం జరిగే ప్రాంగణంలో స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందం, బాంబు డిస్పోజల్ టీం అధికారులు నిశితంగా పరిశీలించినారు. ఏర్పాట్లలో భాగంగా డిచ్ పల్లి 7వ బెటాలియన్ గాడ్ ఆఫ్ హెూనర్ బృందం, బ్యాండ్ టీం ఆర్ ఎస్ ఐ కాంత్ ఆధ్వర్యంలో వైస్ ఛాన్సర్ ప్రో.టి యాదగిరిరావు, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య లకు గౌరవ వందనం సమర్పించినారు. వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. యాదగిరి, కంట్రోలర్ ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్, డీన్స్ తో కలిపి మాక్ సెషన్ నిర్వహించారు. ఈరోజు జరిగిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో రిసెప్షన్ కమిటీ, డయాస్ కమిటీ, సీటింగ్ ఏర్పాటు కమిటీ, సెనేట్ కమిటీ, ప్రింటింగ్ కమిటీ, హాస్పిటాలిటి కమిటీ, ఎంట్రీ %ఉ% రెగ్యులేషన్ కమిటీ, ప్రెస్ %ఉ% మీడియా కమిటీ, ట్రాన్స్పోర్టేషన్ కమిటీ, డిస్ట్రిబ్యూషన్ కమిటీ, డిసిప్లిన్ కమిటీ, గోల్డ్ మెడల్స్ నిర్వహణ కమిటీ, క్యాంపస్ రిజర్వేషన్ కమిటీ కన్వీనర్లు ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ ఆంజనేయులు, ప్రొఫెసర్ కె రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ నాగరాజు, డా.ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రంథాలయం ఎదుట ఉన్న కల్లుబట్టి,

## బెల్ట్ షాప్‌ను వెంటనే తొలగించాలి: అంతిరెడ్డి రాజిరెడ్డి



**బోధన్ జూలై 15.(ప్రజాజ్యోతి).** ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రంధాలయం భవనం ఎదురుగా కల్లుబట్టి, బెల్ట్ షాపు నిర్వహణ తీరుపై జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఎడపల్లి గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఎదురుగానే బహిరంగంగా కళ్ళు దుకాణం నిర్వహించడం, బెల్ట్ షాపు దగ్గర బహిరంగంగా మద్యం సేవిస్తుండడంతో ఆయన ఎక్సైజ్ అధికారులపై మండిపడ్డారు. గత ఆరు మాసాలుగా ఎక్సైజ్ అధికారులకు వీటిని తొలగించాలని తెలిపినప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల తీరు ఇలాగే ఉ ంటే గ్రంథాలయ పాఠకులో, సీనియర్ సిటిజన్స్ ఆందోళన చేసే పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఇప్పటికే తాము ఎక్సైజ్ ఉన్నతాధికారులకు తెలిపామని, జిల్లా కలెక్టర్కు నేరుగా ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రంధాలయ భవనం ఎదుట మందుబాబుల వీరంగం చెడు వ్యసనాల పట్ల ఇప్పటికే పలు ఫిర్యాదులు అందాయన్నారు. ఇకనైనా వీటిని తొలగించకపోతే జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఇన్చార్జి మంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘము నూతన కమిటీ ఎన్నిక



**సిద్దిపేట, జులై15: ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘము నూతన జిల్లా అధ్యక్షులుగా సింగిరాల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగిందని నాయి బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 నెలలుగా అధ్యక్షుడు గా కొనసాగిన కొత్వాల్ నరేందర్ ని తొలగిస్తున్నామని తెలిపారు. 13 గడుస్తున్నా ఇప్పటి వరకు సంఘంలో ఎలాంటి కార్యక్రమలు చేయకపోగా, ఇంత వరకు సంఘం బాడీని నియమిచలేదని తెలిపారు. మాకు పని చేసే వ్యక్తి కావాలనీ, అందుకే నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నుకున్నామని తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్పుల స్వామినిని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాలిగా విద్యాకర్, గౌరవ సలహాదారు సింగిరాల కనకయ్య, వివిధ మండలాల నాయకులు శ్రీరామ్, స్వామి, శ్రీనివాస్, యాదగిరి, బాలరాజ్, తిరుపతి, అనిల్, సుదర్శన్, నర్సింలు, రమేష్, రాజ్ కుమార్, ధనుంజయ్ వెంకట్, శ్రీకాంత్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఫోటో ఫన్ ఫ్లెక్స్ ప్రింటింగ్ కేంద్రాన్ని
## ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ






**(టేక్మాల్ ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల కేంద్రమైన టేక్మాల్ గొల్లగూడెం పరిధిలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు షేక్ మజార్ నూతనంగా ఏర్పాటుచేసిన ఫోటో ఫన్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వ్యాపార కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష దామోదర్ హాజరై ప్రింటింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి ,మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ సయ్యద్ యూసఫ్, మాజీ జెడ్పిటిసి సర్వాణి సరోజ, మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు భక్తుల కిషోర్, టేక్మాల్ మాజీ సర్పంచ్ ఆకుల పాపయ్య, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాగర్, కంకర భరత్ భూషణ్, రామచందర్, దాదాయపల్లి రాజు, లక్ష్మణ్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### కట్టమైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు ఆదాయం 1,25.850లు

**కల్హేర్. 15.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని ప్రసిద్ధ ఆలయ మూర్తి కట్ట మైసమ్మ ఆలయం లో మంగళవారం హుండీ ని లెక్కించారు. హుండీ ఆదాయం మొత్తం రూ. 1,25,850 లు వచ్చినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆషాడ మాసం సందర్భంగా గత ఆదివారం బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు హుండీలో కానుకలు సమర్పించినట్లు చెప్పారు. ఇందులో ప్రభు యాదవ్, లైన్స్ క్లబ్ చైర్మన్ సాయి సంగమేశ్వర్, రవికుమార్, కిషన్ పంతులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని సాలోజిపల్లి గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అల్లాదుర్గం మండలం ముప్పారం తండాకు చెందిన నేనావత్ వాల్యా (45) మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు చెప్పారు. టేక్మాల్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### ఎరువుల దుకాణాలను తానిఖీ చేసిన అగ్రికల్చర్ ఏఈ



**సిర్గాపూర్ జులై 15(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ మండల పరిధిలోని విత్తనాలు, ఎరువుల దుకాణలను మంగళవారం తానిఖీ చేశారు. మందుల దుకాణల్లో స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు, ఈపిఓఎస్ రిపోర్టులను పరిశీలించారు. నియమాలు పాటించని డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ఖరీదు చేసినప్పుడు వాటి యొక్క రశీదు తీయవలసిందిగా, అదే విధంగా తమ ఆధార్ తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. ప్రైవేట్ డీలర్ల వద్దనే కాకుండ పిఏసిఎస్ బొక్కస్గాన్, పిఏసిఎస్ కడ్పల్ లో ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాల్సిందిగా అగ్రికల్చర్ ఏఈ రైతులకు కోరడం జరిగింది.

## ముఖ్యమంత్రిని కలిసిన అనిల్ రెడ్డి

**మేడ్చల్ జులై 15(ప్రజాజ్యోతి):** ఈ రోజు మేడ్చల్ నియోజకవర్గం తుర్కపల్లి జీనోమ్ వాలీ లోని ఐకార్ బయాలజీ సంస్థ కంపెనీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి..రేవంత్ రెడ్డి గారు అనిల్ రెడ్డితో మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,కాంగ్రెస్ పార్టీలో ఓపికతో ఉన్నవారికి తప్పకుండా పదవులు వస్తాయని,రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో యువతకి అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు సూచించారు



## రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ముందస్తు ఏర్పాట్లు ప్రారంభం

– జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులకు దిశా నిర్దేశం



**కోహెడ, జూలై 15 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలనికి ఈ 23న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లను ప్రారంభించింది. మంగళవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఖచ్చితమైన ప్రణాళికతో అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తూ సూచనలు ఇచ్చారు.కోహెడ మండల కేంద్రంలో జరగబోయే భారీ సభకు సంబంధించి స్టీల్ బ్యాంక్ ప్రారంభం, డ్వాక్రా మహిళలకు వడ్డీ రహిత రుణాల పంపిణీ, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు స్టేజ్, వీఐపీ గ్యాలరీలు ఏర్పాటు చేయనున్నారు. వీఐపీ మరియు సాధారణ పౌరుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్, బారికేడ్ల ఏర్పాటు తదితర ఏర్పాట్లు చక్కగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.గవర్నర్ పర్యటనకు ఉపయోగపడే తాత్కాలిక హెలిప్యాడ్ కోసం కోహెడలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల మైదానాన్ని ఎంపిక చేయగా, అక్కడ హెలిప్యాడ్ ఏర్పాట్లకు సంబంధించి ఆర్అండ్బి అధికారులు పనులను ఆరంభించారు.అలాగే, బస్వాపూర్ గ్రామంలో 50 ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించనున్న మెగా ఆయిల్ ఫామ్ మొక్కల నాటే కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ హైమావతి పరిశీలించారు. గుంతలు తీయడం, నర్సరీల నుంచి మొక్కలు తీసుకురావడం తదితర పనులపై ఉద్యానవన శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీ దేవి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి) జులై 15:** సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. చేగుంట మండలంలో విస్తృతంగా పర్యటించి పులిమామిడి గ్రామంలో అంగన్వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, గ్రామ పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలలో పారిశుధ్యం వెల్లి విరవాలని శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. దోమ లార్వా పెరగకుండా ఉండేందుకు నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ పాఠశాలను సందర్శించి ప్రశ్నలు సమాధానా లతో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు..

### అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన
## దుండగులను కఠినంగా శిక్షించాలి

దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరాజు శంకర్

**సిద్దిపేట ప్రజాజ్యోతి :** కర్నూలు జిల్లా బిజినేపల్లి మండల పరిధి లింగసానిపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా చెయ్యిని గుర్తు .తెలియని వ్యక్తులు విరగొట్టడం బాధాకరమైన అటువంటి విషయం.ఈ సందర్భంగా దళిత బహుజన పండు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరాజు శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ చేయకముందే సోమవారం అర్ధరాత్రి చెయ్యి విరగొట్టడం చర్చనీయాంశంగా మారింది.విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని వెంటనే కఠినంగా శిక్షించాలి .దళిత బహుజన ఫ్రంట్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.



## జోగిపేట పట్టణంలో ఘనంగా బోనాల పండుగ



**అందోలు, జూలై 15, (ప్రజాజ్యోతి):** ఆషాడ మాసం సందర్భంగా జోగిపేట పట్టణంలో మంగళవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా తూర్పు గౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల జాతర సందర్భంగా ప్రతిష్ట చేసిన మహంకాళి అమ్మవారిని ముదిరాజ్ సంఘం నాయకులు దర్శించుకున్నారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై నిండుగా ఉండాలని, రోగాలు దరిచేరకుండా ప్రజలను కాపాడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై నిండుగా ఉండాలని, రోగాలు దరిచేరకుండా ప్రజలను కాపాడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డి బి నాగభూషణం, చాపల వెంకటేశం, జుట్టు విఠల్, కే.ప్రసాద్, అరిగే ప్రకాశం, సదాశివుడు, తిమ్మిగారి ప్రవీణ్ కుమార్, జలగరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**మెదక్ (ప్రజాజ్యోతి) 15 జూలై :** లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చేగుంట మండలం పులిమామిడి, బోనాల గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లావ్యాప్తంగా 9,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 5,000 గ్రౌండింగ్ అయి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని , మిగిలిన ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనుల త్వరితగతిన గ్రౌండింగ్ చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతోహా ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లానుహముందు వరుసలో ఉంచాలని కోరారు.హా ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఒక్కో మునిసిపల్,మండలాల వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయి లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడంజరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.హా నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.ముఖ్యంగా పంచాయ తీ కార్యదర్శులుక్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహిం చాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గుపోసి, ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.

# ఎడ్యుకేషనల్, హెల్త్ కేర్ హబ్‌గా అందోల్

– నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా మంత్రి దామోదర

– జాతీయ రహదారి నుండి జోగిపేట – ఆందోల్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను పరిశీలిన

– నర్సింగ్ కాలేజ్, కెజిబివి స్కూల్, మహిళా పాలిటెక్నిక్ కాలేజీల్లో వసతులపై ఆరా..





**అందోలు, జూలై 15, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అందోల్ నియోజక వర్గ పర్యటనలో భాగంగా కేజీబీవీ స్కూల్ ను పరిశీలించిన సందర్భంగా అందోల్ ను ఎడ్యుకేషనల్, హెల్త్ కేర్ హబ్ గా రూపొందిస్తున్నామన్నారు. కేజీబీవీ స్కూల్ లో సి ఎస్ ఆర్ నిధులతో ఆధునికంగా నిర్మించిన డిజిటల్ క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్, విద్యార్థులకు అందిస్తున్న మెనూ ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు, వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అందోల్ జోగిపేట నియోజక వర్గంలో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను సమకూర్చుతున్నామన్నారు. ఆందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్, హెల్త్ కేర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. పర్యటనలో భాగంగా అందోల్ నియోజక వర్గం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. వీటితో పాటు మహిళా పాలిటెక్నిక్ కాలేజీ నీ పరిశీలించారు . నాందేడ్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ నుండి అందోల్– జోగిపేట పట్టణానికి నాలుగు వరసల రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణం శరవేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.



## ఘనంగా జరిగిన పోచమ్మ తల్లి బోనాలు



దౌల్తాబాద్ జులై, 15(ప్రజాజ్యోతి) : దౌల్తాబాద్ మండలంలోని సాల్లింపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి అమ్మవారికి ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ ఉదయాన్నే ఇంటి ముందు కల్లాపి చల్లుకొని రకరకాల నైవేద్యాలతో అమ్మవారికి బోనపు కడవను ఎత్తుకొని ఆటపాటలతో ఊరేగింపుగా కుల మతాల భేదాలు లేకుండా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసం లో బోనాల పండుగ గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తరు.

## ఈ నెల 17 నుంచి దళిత అమర వీరుల సంస్మరణ సభలు

**– కేవిఎన్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల చంద్రప్ప**



**తాండూర్ జులై 15 ప్రజాజ్యోతి :** కుల నిర్మూలన పోరాట సమితిలో భాగంగా పని చేసిన ఎంతోమంది దళితులు అమరులైన వారి జ్ఞాపకా ర్థం నిర్వహించే సంస్మరణ సభలను ఈనెల 17 నుండి వచ్చే నెల6 వరకు నిర్వహించడం జరుగు తుందని కేవిఎన్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల చంద్రప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల నిర్మూలన పోరాట సమితి వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించే ఈ సభలు జూలై 17 నుండి ఆగస్టు 6 వరకు కొనసాగుతాయని చెప్పారు. ఇట్టి సభలను తాండూరు పట్టణం నుంచే ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. జులై 17 గురువారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ సంస్కరణ సభకు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతిని ధులు,హాజరవుతారని చెప్పారు. ఈ సభలను విజయవంతం చేసేందుకు తాండూర్ నియోజకవర్గంలో నుండి దళిత కుటుంబాలకు చెందిన వారు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– శుభాకాంక్షలు తెలియజేసిన చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**



**బషీరాబాద్ జులై 15 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు తాండూర్‌లో వారి నివాసం నందు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి కేక్ తిను పిచ్చి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో పలువురు సీనియర్ నాయకులు కర్ణం పురుషోత్తం రావు, మాజీ కౌన్సిలర్ పరిమళ, మాజీ ఎంపిటిసి హరు సుదన్ రెడ్డి, భగవాన్, సిద్దు, నర్సిరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, జులై 15 (ప్రజాజ్యోతి) :** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లవేళలా ముందు ఉంటానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అక్షయ కాలనీలో రూ. 43 లక్షల నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మంగళవారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, స్థానిక ఇంటి యజమానుల అసోసియేషన్ సంఘం, కంపెనీ యజమానుల సంఘం ప్రతినిధులతో కలిసి రోడ్డు పండ్లను ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి కమ్యూనిటీ హాల్ లో మిగిలి ఉన్న కమ్యూనిటీ హాల్ పనులను కూడా పూర్తి చేయాల్సిందిగా కాలనీవాసులు కోరడంతో అతి త్వరలో ఆ పనులు కూడా ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిడి ప్రభాకర్, హరిబాబు,అలెక్స్, శ్రీరాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గారావు, పాల్గొన్నారు

## ధర్నాలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ జులై 15(ప్రజా జ్యోతి) :** బీసి ప్రజా ప్రతినిధుల ఫోరమ్ (బీసీపీఫ్) ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్దంగా 42% బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన బిసి నాయకుల మహాధర్నా కార్యక్రమంలో పాల్గన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

# సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉంది

**– పక్షపాతం లేకుండా వాస్తవాలను బయటకు తీసుకురావాలి – ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**







**వికారాబాద్ ప్రతినిధి, జూలై 15(ప్రజాజ్యోతి):** సమాజాన్ని మార్చే శక్తి మీడియాకు ఉందని, పక్షపాతం లేకుండా వాస్తవాలను బయటకు తీసు కోరావాలని చేవెళ్ల పార్లమెంటరీ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ.. ప్రతికూల వార్తలతోనే కాకుండా సానుకూల వార్తలతో కూడా సమాజంలో మార్పు తీసుకురావొచ్చన్నారు.

రాజకీయాలను రాజకీయ నాయకులే మాట్లాతారు కాబట్టి మీడియా ప్రతి నిధులు తమ వ్యక్తిత్వాన్ని కాకుండా ప్రజల అభిప్రాయాలను, వాస్తవాలను బయటకు తీసుకురావాలని ఆయన తెలిపారు. దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, భారత ప్రభుత్వం ఈ దేశాభివృద్ధితో పాటు తెలంగాణను కూడా అభివృద్ధి చెస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మీడియా కృషి చేయాలని దీని వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా పాత్ర ఉండాలన్నారు.

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే విధంగా వార్తల ద్వారా సహాయ పడేందుకు మీడియా పాత్ర పోషించాలని కలెక్టర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మీడియా వర్క్ షాప్‌కు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, పీఐబి డిప్యూటీ డైరెక్టర్ మానస క్రిష్ణ కాంత్, పీఐబి ఏడీజీ శృతి పాటిల్, ఎం అండ్ సిఓ శివచరన్, సిడిఏసీ ప్రాజెక్టు మేనేజర్ జగదీష్ బాబు, ఎస్బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లు విధ్యాదర్, శ్రీహరి, వికారాబాద్ జిల్లాలోని మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీరో ఎఫ్ఐఆర్ కేసులపై నిర్లక్ష్యం తగదు

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 15 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లాలో శాంతిభద్ర తల పరిరక్షణ, నేర నియంత్రణకు కట్టుబడి ఉన్నామని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ అధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా జీరో ఎఫ్ఐఆర్ కేసుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గట్టిగా హెచ్చరించారు. జిల్లాలో నమోదైన కేసుల వివరాలను, ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. డిఎస్‌పి, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. దీనివల్ల బాధితులకు సత్వర న్యాయం అందుతుందని, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో, ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. సీసీటీవీలు నేరాల నియంత్రణలో, నేరస్తులను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన చెప్పారు. నిరంతరం వాహన తనిఖీలు (వెహికిల్ చెకింగ్), డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ను పెంచాలని, వీటిని పూర్తిస్థాయిలో అరికట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు, ఆత్మహత్యలు జరగకుండా నివారించేందుకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలతో స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించాలని తెలిపినారు ప్రతి పోలీస్ స్టేషన్‌లో 5 ఎస్ పద్ధతి ని తప్పకుండా పాటించాలని, పరిశుభ్రత, క్రమశిక్షణతో కూడిన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆదేశిం చారు. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ప్రతి ఫంక్షనల్ వెర్టికల్ పనితీరు గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఎన్‌బిడబ్ల్యు (నాన్ బేలబుల్ వారంట్స్) లు పెండింగ్‌లో లేకుండా చూడాలని, వాటి అమలును వేగవంతం చేయాలని ఆదేశించారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి అవసరమైన కౌన్సెలింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వారిని తిరిగి సమాజంలో సక్రమంగా జీవించేలా ప్రోత్సహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో నమోదైన గ్రేవ్ కేసులలో (తీవ్రమైన నేరాలు) నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు పటిష్టంగా దర్యాప్తు (ఇన్వెస్టిగేషన్) చేయాలని ఎస్పీ ఆదేశించారు. నాణ్యతతో కూడిన దర్యాప్తు మాత్రమే నేరస్తులకు శిక్ష పడేలా చేస్తుందని గుర్తు చేశారు. పోలీస్ డైల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని, బాధితులకు తక్షణ సహాయం అందించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీలు పి.వి. మురళీధర్, టి.వి. హనుమంత్ రావు లతో పాటు తాండూర్, పరిగి, వికారాబాద్, ఎఆర్ డిఎస్‌పి, జిల్లా ఇన్‌స్పెక్టర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, జిల్లా ఎస్ఐ అధికారులు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు రాజకీయ రంగంలో కొత్త ఓరవడికను సృష్టించాలి-ఏజీఎం వేణుగోపాలరావు

**– విద్యార్థులు విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి – కూకట్ పల్లి ఎస్సై కే నరసింహ**





**కూకట్ పల్లి, జులై 15 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థులు విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని రాజకీయ రంగంలో కొత్త ఓరవడికను సృష్టించాలని కూకట్ పల్లి నారాయణ స్కూల్ ఏజిఎం వేణుగోపాలరావు అన్నారు. కూకట్ పల్లి జోన్ భాగ్యనగర్ కాలనీలోని నారాయణ పాఠశాల (ఈ కే పీ బ్రాంచ్) విద్యార్థుల క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నాయకులను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏ జీ ఎం వేణుగోపాల్ రావు, కే.నరసింహ (కూకట్ పల్లి ఎస్సై) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ జీ ఎం వేణుగోపాల్ రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి సత్ప్రవర్తన కలిగిన ఉన్నతమైన కొత్త ఆలోచనలతో అన్ని రంగాలలో ముందడుగు వేయాలని తెలిపారు. ఎస్సై నరసింహ మాట్లాడుతూ దేశానికి కావాల్సింది ఉత్తమమైన నాయకులు ఆ నాయకత్వపటిమను విద్యార్థి దశ నుండే అలవాటు పడాలని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి సుజాత, ఆర్ ఐ కృష్ణ, అకాడమిక్ డీన్ రంజిత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సుమయ్యా, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ జన్మదిన వేడుకలు

**– జిహెచ్ఎంసి కార్మికులకు చీరలు, అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసిన యువనేత గాదే శివ చౌదరి**





**కూకట్ పల్లి, జులై 15 (ప్రజా జ్యోతి) :** టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. యువనేత గాదె శివ చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలో పేదవారికి, అలాగే జిహెచ్ఎంసి లో పనిచేసే కార్మికులకు చీరల పంపిణీ చేశారు. అనంతరం వివేకానంద నగర్ కాలనీలోని రాజేశ్వరి అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ లాంటి వ్యక్తి కూకట్ పల్లి నియోజకవర్గానికి రావటం మనందరి అదృష్టమన్నారు. మన కోసం ప్రతినిత్యం 16 గంటలు పని చేస్తున్నారన్నారు. అటువంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండడానికి కారణం సిగాచి పరిశ్రమలో 52 మంది, అలాగే కల్తీ కల్లుతో 9 మంది మరణించడం. అయిన ప్పటికీ కూడా వారి అభిమానులు కూకట్ పల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పుట్టినరోజు కార్య క్రమాలు, సేవ కార్యక్రమాల రూపంలో నిర్వహించడం జరి గింది. ఈ విషయంలో అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. గత ప్రభుత్వం వల్ల మనం ఎలా మోసపోయేమో వివరించారు శివ చౌదరీ. మన భవిష్యత్తు మారాలంటే కార్పొరేటర్ కు, ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాల్సి%ళి%దే అన్నారు. బండి రమేష్ ని మనం గెలిపించుకోవాలి, అలాంటి నాయకుడు పుట్టినరోజులు వేడుకలలో మేము భాగం అవ్వడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, టీపీసీసీ సెక్రెటరీ గాలి బాలాజీ, అవనిగడ్డ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నితీష్ గౌడ్, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ జ్యోతి, బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్య, వైస్ ప్రెసిడెంట్ కల్పన, బండి సుధా, హరి ప్రసాద్ నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, బ్లాక్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలకు అండగా భరోసా కేంద్రం

**– జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి జులై 15(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పోలీస్ కేంద్రంలోని భరోసా కేంద్రం వార్షికోత్సవం సంధార్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) కె. నారాయణ రెడ్డి, భరోసా కేంద్రాన్ని సందర్శించి, కేంద్రం పనితీరును పరిశీలించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో, ఎస్పీ నారాయణ రెడ్డి భరోసా కేంద్రం సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. మహిళల సంరక్షణ, సహాయం కోసం భరోసా కేంద్రం అందిస్తున్న సేవలను కొనియాడారు. బాధితులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు. అనంతరం, ఎస్పీ బాధిత మహిళలకు విక్టిమ్ అస్సిస్టెంట్ ఫండ్ క్రింద ఆర్థిక సహాయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భరోసా కేంద్రం మహిళలకు, పిల్లలకు అండగా నిలుస్తోంది. గృహ హింస, లైంగిక వేధింపులు, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి అన్ని విధాలా సహాయం అందిస్తుంది. బాధితులకు న్యాయం అందించడంలోనూ, వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వడంలోనూ భరోసా కేంద్రం సిబ్బంది పాత్ర అభినందనీయం" అని అన్నారు. భరోసా కేంద్రం ద్వారా ఇప్పటికే వందలాది మంది మహిళలు లబ్ధి పొందారని, వారికి కౌన్సిలింగ్, చట్టపరమైన సహాయం, వైద్య సేవలు వంటివి అందించబడ్డాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులోనూ భరోసా కేంద్రం తన సేవలను విస్తరించి, మరింత మంది మహిళలకు చేరువ అవుతుందని ఎస్పీ నారాయణ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు టివి. హనుమంత్ రావు పివి.మురళీధర్, డీఎస్పీ లు, భరోసా కేంద్రం సమన్వయకర్తలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దిల్ కుష్ నగర్‌లో ప్రభుత్వ ఉన్నత నూతన పాఠశాల మంజూరు

**– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి ఫలించింది**

**– కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**




**బాలానగర్, జులై 15 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ కుష్ నగర్ వాసుల చిరకాల స్వప్నం పేద, మధ్యతరగతి బాల బాలికల కొరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలనీ స్థానికులు విజ్ఞప్తి చేశారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులతో మాట్లాడి పాఠశాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని కోరడంతో స్పందించిన అధికారులు పాఠశాల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానికులతో కలిసి దిల్ కుష్ నగర్ కమ్యూనిటీ హాల్ ను సందర్శించి బిల్డింగ్ లో మౌలిక వసతులు సరిగ్గా ఉన్నాయా లేదా ఒకవేళ లేనిపక్షంలో కొత్త హంగులతో మరమ్మతులు చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.

## చంద్రగిరి నగర్‌లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 15 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్‌లో చంద్రగిరి నగర్ కాలనీవాసుల విన్నపం మేరకు ఇబ్బందికరంగా ఉన్న బంగారి మైసమ్మ గుడి మార్గానికి నూతన సిసి రోడ్డు ఏర్పాటు కొరకు జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి 48 లక్షలతో నూతన సిసి రోడ్డు మంజూరు చేపించడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ చంద్రగిరి నగర్ లో నూతన సీసీ రోడ్లు మంజూరైన సందర్భంగా ఈరోజు బస్తీవాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కారించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. జచంద్రగిరి నగర్‌లో 48 లక్షలతో సిసి రోడ్ల మంజూరైన సందర్భంగా ఆయా కాలనీలలో పర్యటించడం జరిగిందన్నారు. అనునిత్యం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తున్న ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నియోజకవర్గం ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సుభిక్షంగా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ నేత, సంతోష్ యాదవ్, కావలి శ్రీనివాస్, వెంకటేష్, శివ, అమర్ లాల్, కృష్ణ, బాలరాజ్, కైలాష్, వెంకట్ తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవాలయం 103వ వార్షిక బోనాల మహోత్సవం



**శేరిలింగంపల్లి,జూలై 15 (ప్రజాజ్యోతి):** నల్ల పోచమ్మ మహంకాళి దేవాలయం 103 వ వార్షిక బోనాల మహోత్సవంలో భాగంగా మంగళవారం ఉమ్మడి బోనాల పూజా కమిటీ అధ్యక్షుడు దొర్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. సబ్జిమండిలోని మహంకాళి మరియు నల్ల పోచమ్మ దేవాలయ ఘటం ఊరేగింపు మంగళవారం వైభవంగా జరిగింది. టప్పా చబుత్ర, లోధ్ క్షత్రియ నగర్ మలైమెట్ నటరాజ్ నగర్, కుమ్మరవాడి తదితర వీధుల గుండా సాగిన ఘటం ఊరేగింపునకు అన్ని ప్రాంతాల్లో ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బోనాల పూజా కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్,కోశాధికారి దేశబోయిన గోపాల్, సలహాదారులు శ్రీ కట్ట రాజయ్య,సేనాపతి చంద్రశేఖర్, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు,కట్ట శివరాజ్, బుర్ర వేణు కుమార్,కట్ట నర్సింగ్ రావు,అవుశెట్టి శ్యామ్ సుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నంద కిషోర్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన జ్యోతి విద్యార్థులు

జగిత్యాల టౌన్,జూలై 15, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణం లోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన విద్యార్థులు ఈ నెల 11 నుండి 13 వరకు ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల లో జాతీయ స్థాయిలో నిర్వహించబడిన అండర్%-%14 అండర్%-%17 టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి




పాఠశాల ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటారు. ఈ టోర్నమెంట్‌లో యం. విష్ణు ఉత్తమ ఆల్‌రౌండర్‌గా అక్రం షాఖాన్ ఉత్తమ బౌలర్‌గా ఎన్. సాత్విక్ ఉత్తమ కెప్టెన్సీ కి ఎంపికై ప్రత్యేక గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో కూడా ప్రతిభ కనబర్చే విద్యార్థులే సమగ్ర వ్యక్తిత్వాన్ని సాధిస్తారని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఇలాంటి విజయాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలు ఎదుర్కొనగల మానసిక స్థైర్యం, క్రీడా స్ఫూర్తి వీరందరికీ అభినందనీయమని కొనియాడారు. పాఠశాల అందిస్తున్న ప్రత్యేకమైన శిక్షణా విధానం, ఆటలపై అందిస్తున్న ప్రోత్సాహమే ఈ విజయాలకు కారణమని తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే మా లక్ష్యమని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు**

జగిత్యాల,జూలై15, (ప్రజాజ్యోతి)

విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు అన్నారు మంగళవారం రోజున పి ఆర్ టి యు టి ఎస్ కోడిమ్యాల్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు లో



భాగంగా పుడూరు నమిలకొండ చెప్యాల్ కోడిమ్యాల్ కేజీబీవీ మోడల్ స్కూల్ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉండటం డిజిటల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ వినియోగంతో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగిందని దాని మూలంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అంజయ్య రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజ మల్లయ్య నాయకులు రాజయ్య ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పై పరిశీలన.

జగిత్యాల,జులై 15, (ప్రజాజ్యోతి)

జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్(సౌర విద్యుత్ తయారీ) యూనిట్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో హైదరాబాద్ నుండి కంపెనీ ప్రతినిధి స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ





యూనిట్ కోసం రెవెన్యూ శాఖ ఇచ్చిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి త్వరలోనే యూనిట్ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ యూనిట్ ని పర్యవేక్షి స్తున్న జిల్లా ఐకేపీ నాన్ ఫామ్ డి.పి.యం. నారాయణ మాట్లాడుతూ జిల్లా లో ప్రస్తుతం పెగడపల్లి మండలం నందగిరి గ్రామంలో, జగిత్యాల రూరల్ మండలంలో తాటిపల్లి గ్రామంలో సౌర విద్యుత్ తయారీ యూనిట్ల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా మండలాల్లో రెవెన్యూ శాఖ వారు అప్పజెప్పిన ప్రభుత్వ స్థలంలో ఇట్టి యూనిట్లని రెడ్ కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా కంపెనీ రాష్ట్ర ప్రతినిధి రావడం జరిగిందని త్వరలోనే ఈ రెండు మండలాల్లో ప్లాంట్ల ఏర్పాటు పనులు ప్రారంభించడ%శీ% జరుగుతుందని, ఒక్కో ప్లాంట్ దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు ఉంటుందని అన్నారు. వారితో జిల్లా ఎపియం కోల. శ్రీనివాసచక్రవర్తి, మండల ఎపియం వోదెల. గంగాధర్, సి. సి. పోడేటి. గంగారాం, అభ్యుదయ చైతన్య గ్రామ ఐక్య సంఘాల అధ్యక్షురాళ్లు బక్కశెట్టి నర్సమ్మ, వడ్లురి లక్ష్మి,వి. ఓ. ఏ లు,బోలిశెట్టి సురేష్, మెట్టు హారిక, సమాఖ్య సభ్యులు మ్యాకల రాధ, బూర్గుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో కనీసం చెత్త తీసే పరిస్థితి లేదు

జగిత్యాల,జులై 15, (ప్రజాజ్యోతి)

జగిత్యాలమండలం రఘురాముల కోట గ్రామంలో మంగళవారం రోజున నాయకులతో కలిసి శ్రమ దానం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చెత్త తీసే పరిస్థితి లేని ఈ ప్రజా ప్రభుత్వం అందుకే మా నాయకుల తో కలిసి మంగళవారం రోజు చెత్త తీసే కార్యక్రమం పెట్టుకునమని దీనితోనైనా ప్రభుత్వానికి కన్ను విప్పు కలగాలని అన్నారు. అవగాహన లేని రేవంత్ రెడ్డి పాలన వల్ల గ్రామాలు అని అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని గాంధీజీ కన్నా గ్రామ స్వరాజ్యం కెసిఆర్ హయాంలో నెరవేరిందని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రతి రోజు చెత్త సేకరణ దోమల స్ప్రే డ్రైనేజీ లు తీయడం వల్ల గ్రామాలు అద్దంలా మెరిసేవి అని అన్నారు. కరోనా లాంటి మహమ్మారిని ఎదురుకున్నాము అంటే పల్లె ప్రగతి వల్లే అని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 20 నెలల నుండి సర్పంచ్ లు లేక బల్బు పెట్టే పరిస్థితి లేదని, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరిగి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు.



పెండింగ్లో ఉన్న సర్పంచ్ ల బిల్లు లు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. కెసిఆర్ హయాంలో ప్రతి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇచ్చి తడి చెత్త పొడి చెత్తి వేరు వేరుగా చేసి చెత్త తీసుకుపోయేవారని, కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం ట్రాక్టర్ లో డీజిల్ పోసే స్థితిలో లేదు బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితి లేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం పేరిట సంబరాలు చేసుకుంటుంటారు కానీ ఇప్పటికీ ఒక్క మొక్క కూడా నటలేదు కేసీఆర్ హయాంలో నాటిన మొక్కలే ఉన్నాయని కనీసం వాటికి నీరు పోసే స్థితిలో లేరని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఈ పేద ప్రజల ఆరోగ్యం పై కనీస సోయి కూడా లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శానిటేషన్ చేసి సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు సేవకుల్ల పని చేసి తెలంగాణ ను అభివృద్ధి లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంచమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి ఎల్లా రాజన్న నాదెం శంకర్ గంగాధర్ రాజన్న మాజీ ఎంపీటీసీ చిత్తారి స్వప్న శ్రీనివాస్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు హరీష్ అది రెడ్డి అరె రాజేందర్ ధర్మయ్య గంగన్న మహిళలు బస భాగ్య, లక్ష్మి,రామ,తేజ,లక్ష్మి, రాజవ్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు 6000 కోట్లు వెంటనే విడుదల చేయాలి అని జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

జగిత్యాల టౌన్ జులై 15 (ప్రజా జ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈరోజు జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు 6000 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫీజుల కోసం బ్యాంకు ట్రస్ట్ ప్రతిపాదనను ప్రభుత్వం నిర్మించుకోవాలని 100 బిసి కాలేజీ హాస్టల్స్ మంజూరు చేయాలని 120 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయాలని రెసిడెన్షియల్ సీట్లను 30 శాతం పెంచాలన్నారు. ఎందుకు సంబంధించిన వివరాలను ఫీజుల బకాయిల విడుదలలో జాతీయము వల్ల బీసీ' ఎస్సీ 'ఎస్టీ 'బీసీ విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తమ డిమాండ్లపై వెంటనే చర్యలు చేపడతామని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల కోసం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న 20 రూపాయల కూడా చెల్లించలేదన్నారు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు డబ్బాలుగా 1500 కోట్లు విడుదల చేశారు కానీ మన రాష్ట్రంలో ఫీజులు స్కాలర్షిప్లు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఆర్థిక శాఖ కమిషన్ల శాఖ మారిందని 10% నుంచి 15% కమిషన్లు తీసుకొని కాంట్రాక్టర్ల బిల్లును చెల్లిస్తుందని కానీ 14 లక్షల మంది పేద విద్యార్థుల బిల్లులు చెల్లించడం లేదన్నారు ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా ఇంకొక వైపు ఫీజుల స్కాన్లు వేయడానికి ట్రస్ట్ బ్యాంక్ ఏర్పాటు చేసి దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామని కొత్త నాటకానికి తరలిపారని



ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని గట్టిగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు వసతి సౌకర్యం ఉన్నచోట అదనపు సెక్షన్లు ప్రారంభించాలని అలాగే ప్రతి క్లాస్లో 20 శాతం సీట్లు అదనంగా పెంచాలని కోరారు విద్యార్థులు హాస్టల్ సీట్లు దొరకక ఇబ్బంది పడుతున్నారని వెంటనే సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా రాష్ట్రంలో మరో 120 బీసీ గురుకులాలు పరాభించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు కూర్మాచలం ఉమా మహేష్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉ పాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొలిమికుంటలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

చొప్పదండి, జూలై 15(ప్రజా జ్యోతి):

"పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ" కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొలిమికుంటలో గ్రామ ఇంచార్జి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో అవినీతి లేని పరిపాలన అందిస్తున్నామన్నారు . రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం



నాయకులు ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్, ఆకుల సురేష్, అనుమల్ల సత్యం, గుంటి స్వరూప, గోస్కుల కొమురెల్లి, కొట్టె చందు, నూనె చందు, కనుమల్ల రాజశేఖర్, బొడిగె తిరుపతి, చిల్ల ఐలయ్య, పెరుక శ్రీనివాస్, బండారి రాజేశ్, నూనె శేఖర్, జహంగీర్, బండారి అఖిల్, వడ్లూరి నాగరాజు, రాజ్ కుమార్, చొక్కల్ల లక్ష్మణ్, గుర్రం చిన్న రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి

చొప్పదండి, జూలై 15(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డెకరేషన్ లో దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అంబేద్కర్ అభయహస్తం స్కీంకు అర్హులైన ప్రతి దళితునికి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఈనెల 28న కలెక్టర్లకు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ, అసైన్ భూములు, ఇందిరమ్మ ఇండ్ల లోన్లు 10 లక్షలు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీలకు వర్గీకరణ జీవో 33 ప్రకారం విద్యా ఉద్యోగాల సంక్షేమ



పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ సోదరులందరూ ఈనెల 28న జరగబోయే ఎమ్మార్పీఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ మాదిగ, రాష్ట్ర ఉ పాధ్యక్షుడు బాబు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు మల్లేష్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షుడు దీకొండ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి ఆలయంలో గోరింటాకు మహోత్సవం

చొప్పదండి, జూలై 15(ప్రజా జ్యోతి):

చొప్పదండి జ్ఞాన సరస్వతి దేవాలయం లో ఆషాడమాసం సందర్భంగా మంగళవారం గోరింటాకు మహోత్సవం నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలందరూ గోరింటాకును ధరించుకొని ఆటపాటలతో వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నపూర్ణ సెలక్షన్స్ గాలి అశోక్-సరిత చొప్పదండి సౌజన్యంతో రిటర్న్ గిఫ్ట్,బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి,నవ్య కుమార్ స్వామి, ఆలయ



కమిటీ సభ్యులు గుర్రం ఆనంద రెడ్డి, సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి,గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, గుర్రం అరుణ, జానపద కళారత్న జాతీయ అవార్డు గ్రహీత డోలక్ రాజు,గుర్రం మల్లారెడ్డి, సిరిపురం లడ్డు, మహిళలు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఇల్లందకుంట,జూలై14( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా మద్దూరి సదానందం ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు సప్పి



పోషయ్య,ఎలవేని జయపాల్, ప్రధాన కార్యదర్శి గన్ను సంపత్,కోశాధికారి కుకట్ల శ్రావణి,ప్రచార కార్యదర్శి ఇంజం సరిత లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్ల సంక్షేమం కోసం పనిచేస్తామని, సమస్యలను పరిష్కారం కోసం పనిచేస్తూ రేషన్ డీలర్ల అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఎన్నిక అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇల్లందకుంట తహశీల్దార్ రాజమల్లు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.

# బధిర విద్యార్థులకు వృత్తి నైపుణ్య తరగతులు

కరీంనగర్ బ్యూరో,జూలై 15, (ప్రజాజ్యోతి)

బధిర విద్యార్థులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇప్పిస్తూ భవిష్యత్తులో వారు విభిన్న రంగాల్లో రాణించేలా చూస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
శాతవాహన యూనివర్సిటీ సమీపంలో గల ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించారు.
ఇక్కడ బధిర విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బధిర విద్యార్థులు సైతం విభిన్న రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్, కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇందుకోసం ప్రస్తుతం ముగ్గురు ఒకేషనల్ టీచర్లను కేటాయించామని తెలిపారు. విద్యార్థులతో ముందుగా పిల్లో కవర్, బ్యాగ్ వంటి సులువైన వస్తువులను కుట్టించడం నేర్పించాలని అన్నారు. ఈ రకమైన శిక్షణల వల్ల వారు భవిష్యత్తులో విభిన్న రంగాల్లో స్థిరపడతారని, మార్కెటింగ్ పై కూడా అవగాహన వస్తుందని తెలిపారు. బధిర విద్యార్థులతో సంభాషించే విధంగా 100 మందికి సైన్ లాంగ్వేజిలో శిక్షణ ఇస్తామని తెలిపారు. టీచర్లు, ఇన్స్ట్రక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ఈ లాంగ్వేజీ పై తొలుత శిక్షణ ఇస్తామని అన్నారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను సందర్శించి వారి నోట్ పుస్తకాలను, చేతి రాతను పరిశీలించారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణలో మంచి పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇక్కడి సైన్స్ ప్రయోగశాలను ఆధునికంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఒకేషనల్ కోర్సుల కోసం అవసరమైన వస్తువులు సమకూరుస్తామని తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కమల ఉన్నారు.

## అవార్డు అందుకున్న సింగిల్ విండో పాలకవర్గం

చొప్పదండి, జూలై 15(ప్రజా జ్యోతి):

నాబార్డు 44వ వార్షికోత్సవ సందర్భంగా చొప్పదండి సింగిల్ విండో పాలకవర్గం మంగళవారం బెస్ట్ పెర్ఫార్మింగ్ పి ఎసిఎస్ అవార్డును అందుకున్నారు. హైద్రాబాద్ లో వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ సొసైటీకి ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని, సంఘానికి ఎల్లవేళల అండగా ఉంటున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు రవీందర్ రావు, సీఈవో సత్యనారాయణ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. సహకార శాఖ ద్వారా ఆడిటింగ్ సకాలంలో పూర్తి చేయించి, అన్నివిధాలుగా సంఘానికి మార్గ నిర్దేశం చేస్తున్న జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘ పాలకవర్గం సమష్టిగా సభ్యుల అవసరాలకు తగ్గట్టుగా తగు నిర్ణయాలు తీసుకొని, వాటిని సిబ్బంది ద్వారా అమలు పరిచి సంఘం ఈ స్థాయిలో నిలవడానికి ఎంతో కృషిచేస్తున్నామని చెప్పారు. అప్పులు తీసుకొని సకాలం లో తిరిగి చెల్లిస్తున్న రైతుల వల్లే సంఘానికి పేరు రావడం జరిగిందని మల్లారెడ్డి చెప్పారు. సిబ్బంది అంకిత భావంతో పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఉ పాధ్యక్షులు ముద్దం మల్లేశం, కార్యదర్శి కళ్ళెం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



# ప్రతి ఒక్క అధికారి విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ కార్యాలయలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ప్రభుత్వ సిబ్బందికి తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు
- క్యాంటీన్ లో టీ త్రాగి, డబ్బులు చెల్లించిన జిల్లా కలెక్టర్
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి,ప్రభుత్వ సిబ్బంది తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్మిక శాఖ, జిల్లా ఖజానా కార్యాలయం,భోజన శాల,కలెక్టరేట్ రెవెన్యూ విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉపాధి అధికారి,టూరిజం, డిఆర్డీవో, టౌన్ ప్లానింగ్,వ్యవసాయ శాఖ,విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, భూ సేకరణ విభాగం, ఏడి డ్రగ్స్ కంట్రోల్, ఏడి మైన్స్, భూ సేకరణ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాలను, రికార్డు రూములను, ఓపెన్ లాంజ్,టాయిలెట్స్,



క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగుల భోజనశాల గదిలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయ తనిఖీ లో భాగంగా విద్యా శాఖ అధికారులతో మాట్లాడుతూ,జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి,సంపూర్ణ అక్షరాస్యత మండలంగా ప్రకటించేలా కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇటుక బట్టిలలో పని చేసే వారి పిల్లలకు తప్పనిసరిగా విద్య అందేలా చూడాలని అన్నారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్,డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్ తో పాటు ప్రతి శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలని అన్నారు.అధికారులు, సిబ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని, వైద్య కారణాలపై సెలవుల్లో ఉన్న ఉద్యోగుల కారణాలు సహేతుకంగా ఉన్నవి,లేనివి పరిశీలించాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని,దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యాలయం లోపల ఓపెన్ లాంజ్ లలో పచ్చదనం కొరకు మంచి మొక్కలు నాటాలని,ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యాలయ పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో వన మహోత్సవం క్రింద మొక్కలు నాటాలని, గ్యాప్ లన్ని భర్తీచేయాలని కలెక్టర్ అన్నారు.క్యాంటీన్ పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.క్యాంటీన్ లో టీ త్రాగి, కలెక్టర్ స్వయంగా డబ్బులను చెల్లించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే.శ్రీనివాస రావు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి మొదలైన వలసల పరవం.

సత్తుపల్లి జూలై15(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామపంచాయతీ లోగల బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి సోమవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో వలసల పర్వం మొదలైంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి అనేక కుటుంబాలు రావడంతో,డాక్టర్ మట్టా వారిని సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి



చేస్తున్న అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నామని, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీతోనే గడిపినామని తదుపరి పరిణామాల రిత్యా బిఆర్ఎస్ లో ఉన్నామని, స్థానిక సంస్థల ఎలక్షన్ కు మంచి సపోర్టు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు నెంబర్ ఏసూరి ప్రసాద్, లావుడ్య చెన్నారావు,గంప మధు, గంట చెన్నకేశవులు, ఆంగోతు శ్రీను, గంట అశోక్, పలువురు చేరినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు,రుద్రాక్ష పల్లి పంచాయతీ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఒగ్గు భూపతిరెడ్డి,పిన్నమనేని దామోదర్ రావు, బత్తుల భరత్ కుమార్ ,హలావత్ అర్జున,ధరావత్ కృష్ణ, వసంతరావు,కుంట కృష్ణ, సోయం సత్యం, చీళ్ళ గోపీనాథ్,కోండ్రు ప్రతాప్, జారే బాబురావు,ధరావత్ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

కారేపల్లి, జూలై 15,ప్రజా జ్యోతి :

మధిర పట్టణంలో ఈ నెల 19, 20 తారీకులలో జరగనున్న సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పేద ప్రజల సమస్యలే సిపిఐ ఎజెండా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివ రామకృష్ణ అన్నారు. మంగళవారంసింగరేణి మండల



కేంద్రం కారేపల్లి లోని తాతా వెంకటేశ్వర్లు గృహంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలలో దేశ రాష్ట్ర రాజకీయాలపై చర్చ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను కార్మిక రైతు వ్యతిరేక చట్టాలు ను వ్యతిరేకిస్తూ జరిగే ఈ మహాసభలకు రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి ప్రభుత్వం నిజాయితీని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శివరామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, మండల సిపిఐ కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, మండలసహాయ కార్యదర్శి చేన్నంశెట్టి భూషయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు వడ్డే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాలు సకాలంలో అందించారా..!

### కొనుగోలు కేంద్రాలలో ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలా...

### అధికారులు, రైతుల వద్ద వివరాలను సేకరించిన రాష్ట్ర కో-ఆర్డినేటర్.

నేలకొండపల్లి, జులై 15 ప్రజా జ్యోతి:

ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కు సంబంధించిన యంత్ర పరికరాలు సకాలంలో అందించరా లేదా అనే విషయాల పై ప్రభుత్వం నియమించిన రాష్ట్ర కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బీ.ఎన్.రావు ఆరా తీశారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో యంత్రాలను, ఫ్యాడీక్లీనర్, తేమ శాతం యంత్రం, ఎలక్ట్రానిక్ కాంటాలు, లిఫ్టర్ మరియు క్లీనర్ యంత్రాలను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన యంత్రాలు ప్రస్తుతం ఉన్నాయా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మార్కెట్ కార్యాలయం లో సొసైటీ సీఈవోలు, ఐకేపీ, మార్కెట్ అధికారులతో ప్రత్యేక సమావేశం -నిర్వహించారు. యంత్రాలు కొనుగోలు సమయంలో సంబంధిత అధికారులు అందించరా లేక జాప్యం చేశారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. యంఎస్పీ యంత్రాలు 350, టార్పాలిన్ లు 15 వేలు, ఎలక్ట్రానిక్ కాంటాలు 350, తేమ శాతం పరిశీలన యంత్రాలు 362 లను జిల్లా లోని ఆయా కొనుగోలు కేంద్రాలను సరఫరా చేసిన వాటి వివరాలు, అవి సక్రమంగా పని చేస్తున్నాయా లేదా



మరమ్మతులతో ఇబ్బంది పెట్టాయా ...ప్రస్తుతం వాటి కండీషన్ ఎలా ఉంది..ఇంకా కేంద్రాలకు ఏమైనా సౌకర్యాలు కావాలా అని ఇటు రైతుల నుంచి..అటు అధికారుల నుంచి వివరాలు సేకరించారు. అనే విషయాలను తెలుసుకున్నారు. కేంద్రాల వారీగా యంత్రాల పంపిణీ పై సమాచారం ను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల ఇంకా విజయవంతంగా నిర్వహించేందుకు ఏమైనా చేయాలా అనే విషయం గురించి చర్చించారు. జిల్లాలోని రైతులు...ఐకేపీ, ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సీఈఓ లు, మార్కెటింగ్ శాఖ అధికారులు కేంద్రాల పని తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం కు నివేధిక ను అందించేందుకు క్షేత్ర స్థాయిలో పరిశీలన కు మార్కెట్ ను సందర్శించినట్లు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బీ.ఎన్.రావు పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి యం.ఏ.ఆలీమ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## భర్త మందలించాడని భార్య ఆత్మహత్య.

సత్తుపల్లి జూలై15(ప్రజా జ్యోతి).

భర్త మందలించాడని భార్య ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సిద్దారం గ్రామానికి



చెందిన గొల్లమూడి దుర్గా భవాని (28) తన భర్త గోపి సోమవారం రాత్రి మద్యాహ్నం సేవించి భార్యను మందలించటంతో, మనస్థాపానికి గురి అయిన ఆమె ఇంట్లో ఉన్న యాంటీబయాటిక్ టాబ్లెట్ వేసుకోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మంగళవారం మృతి చెందింది. గత ఐదు సంవత్సరాల క్రితం వారి ఇరువురు ప్రేమ వివాహం చేసుకోగా,వారికి కుమార్తె కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భద్రాచలం తెదేపా నూతన పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

భద్రాచలం టౌన్, జులై 15(ప్రజాజ్యోతి):

మంగళవారం భద్రాచలం పట్టణం లో తెలుగుదేశం పార్టీ భద్రాచలం నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, భద్రాచలం నియోజకవర్గం పరిశీలకులు వట్టం నారాయణ దొర ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. భద్రాచలం తెలుగుదేశం నాయకులు వట్టంనారాయణ దొర సమక్షంలో ఏఅధ్యక్షులుగా తాళ్లూరి చిట్టిబాబు, ఉపాధ్యక్షులు రేపాక రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమితో తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి రావడం ఖాయం అని, భద్రాచలం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ప్రతి గ్రామంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ప్రయోజనకరంగా ఉన్నాయి, ప్రతి కార్యకర్త ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి రెండు దశాబ్దాలుగా అధికారం లేకపోయినా పార్టీకి కట్టుబడి ఉండటం తెలుగుదేశం పార్టీ కుటుంబానికి మాత్రమే చెందుతుంది అని, అంతటి క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తలు అదే క్రమశిక్షణతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు,ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు పోటు రంగారావు, కొడాలి శ్రీనివాస్ , కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్ , పిల్లంటి దేశప్ప, అభినేని శ్రీనివాస్ , సీనియర్ నాయకులు శ్రీనివాస్ , వాసిరెడ్డి చలపతిరావు, నూతలపాటి దాసయ్య, పాల్గొన్నారు.





## భద్రాచలం ఏజెన్సీలో అధిక ఫీజులు నియంత్రించాలి

### విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలు 50 శాతం ఫీజులు రాయితీ ఇవ్వాలి

భద్రాచలం టౌన్, జులై 15(,ప్రజాజ్యోతి):

ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ స్థాయి ఫీజులను అధికంగా వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జాతీయ వినియోగదారులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చెట్టి జస్వంత్ భద్రాచలం విద్యాశాఖ అధికారి టీ. రమ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో కార్పొరేట్ స్కూల్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్య చట్టాలను కాలగర్భంలో కనిపిస్తున్నారని అన్నారు, అంతేకాకుండా భద్రాచలంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆ చట్టం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 25 శాతం ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు, మరీ ముఖ్యంగా భద్రాచలం ఏజెన్సీలో నిత్యం సమాజం కోసం శ్రమిస్తూ నాలుగవ స్తంభం లా పనిచేసే జర్నలిస్టుల పిల్లలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన ఆదిదేశాలనుసారం ప్రైవేట్ పాఠశాలలు




ఫీజులలో 50శాతం రాయతీ కల్పించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు ఇచ్చినా కూడా చాలామంది ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జాతీయ వినియోగదారులు, మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు

## నలుగురికి ఎల్ వోసీ పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.

### మోకాలి శస్త్ర చికిత్స కోసం రూ. 6లక్షలు మంజూరు.

కారేపల్లి జూలై 15, ప్రజాజ్యోతి:

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో నలుగురికి మోకాలి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు మంజూరయ్యాయి. సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మండేపూడి కృష్ణారావు, మండేపూడి సత్యమ్మ లు మోకాలి శస్త్ర



చికిత్స అవసరమై..ఆర్థిక తోడ్పాటు కోసం ఇటీవల ఎంపీ ని కలిసి వారి ఆర్థిక పరిస్థితి వివరించగా ఎంపీ వెంటనే స్పందించి మంజూరు చేయించిన ఎల్ వోసీ పత్రాలను మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధితులకు అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లో మోకాలి ఆపరేషన్ కోసం ఒక్కొక్కరికీ రూ. 1.50 లక్షల చొప్పున కేటాయించారని, శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారంతా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# రోహిణి కార్తెను తలపిస్తున్న ఆరుద్ర కార్తె

- మొఖం చాటేస్తున్న మబ్బులుబిబి మురిపిస్తున్న మేఘాలు
- కరుణించని వరుణుడు
- వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాత
- మారుతున్న ప్రకృతి వైపరీత్యాలు
- కాసేపు ఎండబి మరి కాసేపు వర్షం

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 15, ప్రజా జ్యోతి

కాలం మారిందిరో అనే తెలుగు సినిమా పాట మాదిరిగానే రాను రాను ఏడాది కేడాది ప్రకృతిలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి, ప్రతి సంవత్సరం జూలై నెలలో భారీ వర్షాలు పడి రైతాంగం అనేక పంటలు వేసేందుకు దుక్కులు దున్నే పనిలో నిమగ్నమయ్యే ప్రస్తుత పని రోజులలో నేడు రోహిణి కార్తె తలపించే విధంగా ఎండలు ఉండడంతో ప్రజలు ,రైతులు ఇదేమి కాలమంటూ చర్చించుకోవడం కనిపిస్తుంది, తొలి ఏకాదశి వచ్చిందంటేనే రైతులు పొలం పనిలో సందడిగా ఉంటూ ఆనందోత్సవాలతో పంటలు పండించుకునే సమయంలో గత నెల రోజుల నుండి చెదురు మొదురు వర్షాలు మినహా రైతులు వేసిన పంటలకు సరిపడ వర్షాలు లేక అన్నదాతలు విలవిల లాడుతున్నారు, ప్రతిరోజు ఉదయం కాసేపు ఎండ, మధ్యాహ్నం మరి కాసేపు వాతావరణం చల్లబడటం, సాయంత్రం నుండి ఒక్కసారిగా మబ్బులు కమ్మి భారీ వర్షం పడే విధంగా మేఘాలు మురిపిస్తూనే మరుసటి రోజు విపరీతమైన ఉష్ణోగ్రత నమోదవడంతో ప్రకృతి వాతావరణంలో వస్తున్న మార్పులతో కాలం ఎటు పోతుందోనని ఆరుద్ర కార్తె లో వర్షాలు పడే సమయంలో మబ్బులు మొహం చాటేస్తూ దోబూసులాడుతుండడం, వరుణుడు కరుణించకపోవడంతో రైతులు ,ప్రజలు మారుతున్న కాలాలకు అనుగుణంగా మేసులుకుంటూ ముందుకు పోయే పరిస్థితులు నేడు దాపరిస్తున్నాయని చెప్పుకోవచ్చు, ప్రస్తుతం మండలంలో రైతులు వరి ,పత్తి ఇతర ముఖ్యమైన పంటలు పండించేందుకు విత్తనాలు వేసి సిద్ధంగా ఉండగా సరైన వర్షాలు లేక వేసిన విత్తనాలు ఎక్కడ కుళ్ళిపోతాయోమోనని భయాందోళనలకు రైతులు గురవుతున్న పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయి, వాతావరణ శాఖ అధికారులు మాత్రం ఈ ఏడాది భారీగా వర్షాలు కురుస్తాయని చెప్పుకు వచ్చిన అందుకు భిన్నంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుండడంతో రైతులు, అని వర్గాల ప్రజలు అయోమయంలో పడి ప్రతిరోజు వేసవికాలం, మరి కాసేపు శీతాకాలం, మరికొంత వర్షాకాలంలను చవిచూడాల్సిన రోజులు దాపరించి ఉన్నాయని చెప్పుకునే విధిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం చూస్తుంటే ఇంకా రాబోయే రోజులలో కాలం ఏ విధంగా ఉంటుందో ఎప్పుడు వర్షాలు పడతాయో, ఎప్పుడు ఎండలు ఉంటాయో ప్రస్తుతం ప్రకృతులను చూస్తుంటే కాలజ్ఞానంలో బ్రహ్మంగారు చెప్పినట్లుగానే జరుగుతున్నాయేమోనని అనుకోవడంలో సందేహం లేదనిపిస్తుంది, ఏదేమైనప్పటికీ ఈ ఏడాది జులై నెల మాత్రం వేసవి కాలాన్ని తలపిస్తుండడంతో రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు,

## ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ(బిజెపి) మండల సమావేశం

**మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన**

**ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గురాల లక్ష్మారెడ్డి**

**రాష్ట్ర బీసీ కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్**

ఎల్కతుర్తి జులై 15 (ప్రజాజ్యోతి):
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు స్థానికసంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గురాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర



బీసీ కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుడితాడి చిరంజీవిలు హాజరైనారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. స్థానికసంస్థల ఎన్నికలలో మండలం లోని అన్ని గ్రామాలలో వార్డ్ మెంబర్, సర్పంచ్ జడ్పిటిసి స్థానాలను గెలిచే అవకాశముందని, కేంద్రమంత్రి బండిసంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కి ఎనలేని కృషి చేస్తున్నారని ప్రజలు కాంగ్రెస్, తెరాస పట్ల విసిగి పోయి ఉన్నారని భారతీయ జనతా పార్టీ తరపున నిలబడిన ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవడానికి ప్రయత్నించాలని, గ్రామాలలో కాషాయపుజెండా ఎగురవేయాలని అన్నారు. గుర్రాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలదాహార్తి తీర్చేందుకు బోర్లు,నడవడానికి కూడా దారిలేని ఊర్లలో సిసి రోడ్లు కమ్యూనిటీ హాల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి పథంలో కరీంనగర్ ముందుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు శక్తి కేంద్ర ఇంచార్జి లు,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగింది

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహణ**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రజా రంజకమైన పాలన సాగిస్తున్నారు.**

**యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ధర్మల శ్రీకాంత్**

కమలాపూర్, జూలై 15(ప్రజాజ్యోతి న్యూస్):
ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని హుజురాబాద్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధర్మల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,



మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం ఇన్ చార్జి ఒడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ధర్మల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల్లో సన్నబియాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని హర్షం వ్యక్తం చేశారు. రేషన్ కార్డుల పంపిణీ, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం, రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతు రుణమాఫీ చేయడం రెండేళ్ల పాలనలో ఎన్నో ప్రజా రంజకమైన విధానాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. కమలాపూర్ బస్టాండ్ ప్రాంతంలో పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్,డాక్టర్ మౌటం కుమారస్వామి, తడక శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి పైసా శరత్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, కెత్తే రవి, పోడేటి బిక్షపతి,పుల్ల శోభన్ బాబు, పరశురాము, బొల్లం రాజీ రెడ్డి,తిరుపతి రెడ్డి, ఇనుగాల బిక్షపతి,వాసాల శ్రీనివాస్,ఆకినపల్లి బిక్షపతి, సముద్రాల కృష్ణ, లింగయ్య, , ఆడెపు శ్రీకాంత్, మండల యువజన శాఖ ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, ఎంబడి తేజ, నవీన్, సత్యపాల్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

మొదటిపేజీ తరువాయి..

కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది.

# విద్యా,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించండి: కలెక్టర్ స్నేహ శబరీష్

**మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల తనిఖీ..!**

**ప్రభుత్వ హాస్పటల్లో మెరుగైన సేవలు అందించాలి..!**

**వన మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..!**

**మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్..!**

కమలాపూర్, జులై 15(ప్రజాజ్యోతి న్యూస్):
హనుమకొండ జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరిష్ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ,ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.పోర్టబుల్ ఎక్స్ రే



మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్, రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు.ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి, ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు.
వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవోని ఆదేశించారు. కమలాపూర్ లో ఏప రకముల టెస్టులు చేయడం జరుగుతున్నది అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. మహాత్మ జ్యోతిబాపూలే బాలుర



పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు విద్యార్థులతో కల్పిస్తున్న సదుపాయాలు ఆహారం మంచినీటి వసతి హాస్టల్ వసతి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో నాణ్యమైన ఆహారాన్ని విద్యని అందించాలని అన్నారు. డార్మెంటరీ, హాస్టల్ లను పరిశీలించారు. హాస్టల్ నిర్వహణలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎమ్మార్వో మారుపాక సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు,ఆర్సిఓ రాజ్ కుమార్ ఎంజెపి ప్రిన్సిపల్ డాక్టర్ తాదూరి రవీందర్ డిసిహెచ్ఎస్ గౌతమ్ చౌహన్,డిఎం అండ్హెచ్ఓ అప్పయ్య,సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ,హెచ్ఈఓ రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ

మొదటిపేజీ తరువాయి..

సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో దేశ వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించనున్న నేపథ్యంలో సీఈసీకి తెలుగుదేశం పార్టీ 7 సూచనలు చేసింది. ఢిల్లీలో సీఈసీని కలిసిన తెదేపా నేతల బృందం ఈమేరకు పార్టీ తరపున వినతిపత్రం అందించింది. ఎస్ఐఆర్‌ను ఏపీలో అమలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధ్రువపత్రాల విషయంతో పాటు- ఓట్ల తొలగింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలపై సందేహాలను లేవనెత్తింది. ఎస్ఐఆర్ వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని, ఎవరి ఓట్లు- తొలగించబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెదేపా నేతలు తెలిపారు. తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, కూన




రవికుమార్ తదితరులు సీఈసీని కలిసిన వారిలో ఉన్నారు. ఓటర్ల జాబితా ధ్రువీకరణను బలోపేతం చేయాలని,కాగ్ ఆధ్వర్యంలో ఏడాదికోసారి థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించాలి. ఓటర్ల జాబితా రూపొందించడంలో ఏఐ సాయం తీసుకోవాలని టిడిపి సూచించింది.ఆధార్ సహాయంతో నకిలీ ఎపిక్ నంబర్లను గుర్తించాలని,. ఇంక్ ఆధారిత ధ్రువీకరణ స్థానంలో బయోమెట్రిక్ వెరిఫికేషన్ ప్రక్రియను అమలు చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లను భాగస్వాములను చేయాలి. డ్రాఫ్ట్ రోల్స్‌ను ముందస్తుగా బీఎల్ఏలతో పంచుకోవడాన్ని తప్పనిసరి చేయాలని కోరింది. ఓటర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించి జిల్లాల వారీ డేటాను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచాలి.. దీనివల్ల పారదర్శకతతో పాటు- ప్రజలు సులభంగా చెక్ చేసుకోవచ్చని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్నికల సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం, జరిమానాలు విధించడం చేయాలి. స్థానిక పరిస్థితుల ప్రభావం ఎన్నికలపై పడకుండా బీఎల్‌వోలు, ఈఆర్వోలను తరచూ మారుస్తుండాలని అన్నారు. వలసదారులు, గిరిజన తెగలకు చెందిన వారు, నిరాశ్రయులైన వారి పేర్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. దీనికోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని టిడిపి తెలిపింది. ఓటర్ల జాబితాపై సంప్రదింపులు, పర్యవేక్షణకు ప్రతి నెలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లా, నియోజకవర్గ ఎన్నికల అధికారులు సమావేశాలు నిర్వహించాలనికూడా నేతలు సూచించారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

మొదటిపేజీ తరువాయి..

శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళుతున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

## సంస్థ అభివృద్ధికి పాటుపడాలి :జిఎం దేవేందర్

మందమర్రి, జూలై 15(ప్రజాజ్యోతి ) :
భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క



ఉద్యోగి అధికారి పాటుపడాలనీ జిఎం దేవేందర్ అన్నారు. ప్రస్తుత ఉద్యోగుల తల్లిదండ్రులు విధులు నిర్వహించిన సమయంలో ఉన్న పరిస్థితులు నేడు లేవు అని అన్నారు. స్థానిక %జజు=% క్లబ్ వేదికగా కాసిపేట ఒకటి, రెండోవ గనులలో కనీసం నూరు మస్టర్లు చేయని, గైర్హాజరు ఉద్యోగులకు జనరల్ మేనేజర్ జి. దేవేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని అన్నారు. గైర్హాజరు ఉద్యోగుల తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో 214 మందికి గాను 74 మంది గైర్హాజరు ఉద్యోగులు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, కేకే డిస్పెన్సరీ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కందుల శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967